ఆయుర్వేదవైద్యశిఖామణి
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పూర్ణచంద్రోదయం
తులం 1-కి రు. 20-0-0
(బంగారు భస్మం నికిగా యివ్వబడును.)
వసంతకుసుమాకరం
తులం 1 కి రు. 25/- 300 విధములు
ఆయుర్వేదౌషధములు దొరకును.
ఆంధ్రోరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాడీపేట — గుంటూరు.

ఆంధ్రపత్రిక.

316761

రేడియో
(తెలుగు పుస్తకము)
రేడియో అనగా ఏమి?
లాభము ఏమి?
అన్ని విషయములున్నవి.
తప్పక చదవండి. వెల రు 0-4-0.
విక్టరీ స్టోర్సు,
లీడింగ్ రేడియో డీలర్సు
పోస్టుబాక్సు 59, గుంటూరు.

The Andhra Patrika, Madras. | Regd No 1118. Vol 33 No. 299 SATURDAY 22nd MARCH 1947 వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

కాంగ్రెస్‌పక్షనాయకునిగా ఓ. పి. రామస్వామిరెడ్డియార్ ఎన్నిక

పాకిస్తానుకు మధ్య ప్రాచ్యదేశముల ప్రాతికూల్యము

ఈజిప్టు రాయబారవర నాయకుని ప్రకటన

కరాచీ, మార్చి 19: 'మధ్య ప్రాచ్య దేశములు ఆసియాఖండమునందలి అన్నిదేశముల ఐక్యతను వాంఛించుచున్నవి. దేశముల విభజనకు అవి ప్రతికూలము—నున్నవి. ఇది భారతదేశమునకుగూడా వర్తించును' అని ఆసియాదేశముల సభకు ఈజిప్టురాయబారవర్గ నాయకుడుగా వచ్చిన ముస్తఫామోహమెన్ గారు అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధితో నుడువుచు చెప్పిరి.

"విదేశీయాధికారమును తొలగించుట ప్రస్తుతసమస్యయై యున్నది. ఈపనిలో ముఖ్యులుకలుసువారు తోడ్పడవలెను. పాకిస్థాను సమస్యగాని, మరే సమస్యగాని

కాంగ్రెస్‌పక్ష సమావేశం వార్తలు
—2 వ పేజీ.

విదేశీయపరిపాలనము అంతమైన తరువాతనే ఉత్పన్నము కావలసును. ఈసమయములు గృహసమస్యలుగా నుండవలెను; పరస్పర అనుకూలభావమున పరిష్కరించుకొనబడవలెను. కెయిరోలో నేను జిన్నాగారిని కలసి కొన్నప్పుడు భారతజాతీయ మహాసభ, ముస్లిమ్ లీగు ఒడంబడికకు వచ్చుట అవసరమని ముస్లిమ్‌లీగు నాయకులతో చెప్పితిని. అందరు ఏకమై తమదేశ స్వాతంత్ర్యమును సాధించుటకుగానుగృహసమస్యలను పరిష్కరించుకొనవలసినదని రెండు పక్షముల నాయకులకు మరల విజ్ఞప్తిగావించుచున్నాను. భారతదేశమునకు స్వాతంత్ర్యములభించినయెడల పరాధీన జాతులన్నిటికి స్వాతంత్ర్యము లభించినట్లగును; అని ముస్తఫామోహమెన్ గారు చెప్పిరి. ఈయన 'ముస్లిమ్ సోదరబృందం' ప్రతినిధి రెండుమాసములనుండి కరాచీ రేపు ఆరోగ్యశాఖాధికారులు ఈయన నిచ్చట ఆపియుంచిరి. రేపు ఈయన ఢిల్లీ బయలుదేరి వెళ్ళును. ఆసియాఖండదేశముల శాఖలో పాల్గొన్నతరువాత దేశములో పర్యటన గావించి, భారతనాయకులను కలసికొనసంకల్పించుచున్నారు. 'ముస్లిమ్ సోదరబృందశాఖలను నెలకొల్పుటకుగాను ఆయన ఆగమనిస్థానము, ఇండోనీసియా, పెర్షదేశమునున్నాడు. (అ. ప్రె.)

ఇండియామంత్రిశాఖోద్యోగుల కాలసమాప్తికి త్వరలో తేదీనిర్ణయం

కామన్సుసభలో బ్రిటిష్‌ప్రభుత్వం ప్రకటన

చేస్తుందని లండన్ రాజకీయవర్గాల అభిప్రాయం

లండన్, మార్చి 20: భారతదేశంలోపనిచేస్తున్న ఇండియామంత్రి శాఖోద్యోగుల (ఇండియన్ సివిల్ సర్వీస్, ఇండియన్ పోలీస్ సర్వీస్) పదవీకాలాన్ని సమాప్తం చేయడానికి బ్రిటిషుప్రభుత్వం త్వరలోనే ఒక తేదీని ప్రకటించవచ్చునని విషయజ్ఞులైన లండన్ రాజకీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఇక కొన్ని వారాలలోనే పార్లమెంటులో బ్రిటిష్‌ప్రభుత్వం ఈ ప్రకటన చేసే సూచనలు కనబడుతున్నవని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రెజర్ వైటన్ వ్రాస్తున్నాడు. ఈ తేదీ 1948 జూన్ లోపుగానే వుంటుంది.

భారతదేశ పరిపాలనాధికారాన్ని భారతీయుల హస్తగతం చేయడానికి వీలుగా బ్రిటిష్ ప్రభుత్వం కామన్సుసభలో ఒక బిల్లును ఈ సంవత్సరం సెప్టెంబరు నెల మొదలు వచ్చేసంవత్సరం మార్చి నెలలోపుగా ఎప్పుడో ఒకప్పుడు ప్రవేశపెట్టవచ్చుననికూడా లండన్ రాజకీయవర్గాల అభిప్రాయం.

1948 జూన్‌లోపుగా భారతదేశ పరి

(3-వ పేజీ చూడుడు)

"ఇంతలో భారతదేశంలోని బ్రిటిష్ సేనల ఉపసంహారం జరుగదు"

కామన్సుసభలో ఎ. వి. అలెగ్జాండర్ ప్రకటన

లండన్, మార్చి 18: "పరిపాలనాధికారాన్ని భారతీయులకప్పగించే లోగా భారతదేశంనుంచి తమ సైన్యాలను పూర్తిగా ఉపసంహరించడానికి బ్రిటిషుప్రభుత్వం సంకల్పించదు.

"ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసిన పట్టినుంచి, భారతదేశంలో మనసైన్యాలు చాలా భాగం తగ్గించబడినాయి.

"అధికారాన్ని భారతీయులకు ఒప్పగించే లోగా ఉన్న యీ 16 మాసాంతవ్యవధిలో మనం నిర్వహించవలసిన బాధ్యత చాలా ఉంది. ఈ బాధ్యత కారణంగా బ్రిటిషు సైన్యాలు యింకా భారతదేశంలో ఉండవలసిన అవసరమున్నది. అందుచేత, భారతదేశంనుంచి మనసైన్యాలను పూర్తిగా ఉపసంహరించాలని మనం సంకల్పించడంలేదు."

అని, ఇటీవల శ్వేతపత్రంలో నిర్వచించబడ్డ ప్రభుత్వరక్షణ విధానాన్ని సభ్యులు ఆమోదించాలని కోరుతూ, అలెగ్జాండరు ఉపన్యసించాడు.

ప్రభుత్వ ప్రతిపాదనపై 46 మంది తిరుగుబాటు లేబరు సభ్యులు ఒక సవరణ ప్రవేశపెట్టారు. పార్టీ ప్రభుత్వవిధానంపై తిరుగుబాటుచేసిన యీ 45 గురు సభ్యులలో, ఉడ్రా వైట్, క్రాసుమన్, మైకెల్ ఫుట్ మున్నగు ప్రముఖులు ఉన్నారు.

ప్రభుత్వప్రతిపాదనపై చర్చ ప్రారంభమయ్యే ముందుగా, లేబరు సభ్యుల సవరణను స్పీకరు త్రోసిపుచ్చాడు.

బ్రిటిషు ప్రభుత్వరక్షణ విధానానికి సంబంధించిన ఒప్పందరద్దుపై, లేబరు తిరుగుబాటుసభ్యులు సాగించిన విమర్శకుసమాధానం చెబుతూ రక్షణశాఖామంత్రి ఎ. వి. అలెగ్జాండరు యిలా అన్నాడు.

"1940 సంవత్సరం బ్రిటను ఎదుర్కొవలసివచ్చిన గడ్డుపరిస్థితులను మీరు విస్మరించిఉన్నట్లైతే, బ్రిటిషువారి జ్ఞాపకశక్తి

(2 వ పేజీ చూడుడు)

గవర్నర్‌తో శనివారం కృపలానీ సంభాషణ

అందరూకలసి పనిచేయాలని కాంగ్రెస్‌అధ్యక్షునీ హెచ్చరిక

మద్రాసు, మార్చి 21: రాష్ట్రశాసనసభల కాంగ్రెస్ పక్షవార్షికసభ కొత్తనాయకుని నిమిత్తం ఈ రోజు సాయంత్రంబాంక్వెటింగ్ హాలులో జరిగింది. నాయకత్వానికి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు, ఓమందూరు పి. రామస్వామిరెడ్డియార్‌గారు పోటీ చేసినారు.

రహస్యబాలెట్ పద్ధతిన వోటింగ్ జరిగింది.

ప్రకాశం పంతులుగారికి 73 వోట్లనూ, రామస్వామిరెడ్డియార్‌గారికి 116 వోట్లునూ వచ్చినవి.

అధ్యక్షతవహించిన వైద్యనాథ అయ్యరుగారు రెడ్డియార్‌గారు ఎన్నికైనట్లు ప్రకటించారు.

వీరు గవర్నరును రేపు కృపలానీగారి సమావేశం అనంతరం కలుసుకోవచ్చును. ఆదివారంగాని సోమవారంగాని కొత్త మంత్రివర్గం ఏర్పడవచ్చును.

ప్రారంభంలో శ్రీ ప్రకాశంగారు అధ్యక్షత వహించారు. రాష్ట్రపతి శ్రీకృపలానిగారు తన సందేశము గూర్చిన సమాచారములు తాను గవర్నరుతో రేపు మాట్లాడవలసియున్న విషయము గూర్చియు పార్టీ సభ్యులు ఐక్యతతో వ్యవహరించాలనీ విన్నవిస్తూనూ దాదాపు 20 నిమిషాలు మాట్లాడారు. తరువాత శ్రీ వైద్యనాథయ్యర్ గారు అధ్యక్షత వహించి సభ వ్యవహారము జరిపినారు.

సభాధ్యక్షులుగ వైద్యనాథయ్యరు గారికి పోటీగా కె. నటరాజను పేరు ప్రతిపాదించబడెను. చేతులెత్తుటద్వారా వైద్యనాథయ్యరుగారే ఎన్నుకొనబడిరి.

లీడరు పదవికి శ్రీ టి. ప్రకాశంగారి పేరు శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డియార్ గారి పేరు ప్రతిపాదింపబడినవి. సభకు 189 మంది సభ్యులు హాజరైనారు. శ్రీ ప్రకాశంగారిపేరును శ్రీ కే. వరదాచారిగారు ప్రతిపాదించిరి. శ్రీ లక్ష్మీశంకరయ్యగారు బలపరచినారు. శ్రీ రెడ్డియారుపేరును డా॥ రాజన్‌గారు ప్రతిపాదించగా, శ్రీ కాళేశ్వరరావుగారు బలపరచారు. రహస్య బాలెటుపద్ధతిని ఓటింగు జరుగుచున్నది.

కొత్తవైస్రాయి ఇండియా ప్రయాణం

లండన్, మార్చి 20: కొత్త వైస్రాయి మౌంట్‌బాటెన్, ఆయనసతి, వారి చిన్నకుమార్తె పెమీలా నార్తుహోల్టు విమానాశ్రయంనుంచి ఈ రోజు విమానంలో భారతదేశానికి ప్రయాణమై వెళ్లారు.

రాయల్‌నేవికి చెందిన కెప్టెన్, ఆర్థర్ రాబర్టు బ్రాక్మన్ (ఇతడు మౌంట్‌బాటెన్‌కు ప్రైవేట్ సెక్రటరీ) లెఫ్టినెంట్ కమాండర్ పి. ఎన్. హోవ్స్, కొత్త వైస్రాయి ఉద్యోగపరివారానికి చెందిన ఇంకా ముగ్గురుకూడా మౌంట్‌బాటెన్, దంపతులతో భారతదేశానికి ప్రయాణమైనారు.

మౌంట్‌బాటెన్, దంపతులు, వారి కుమార్తె 'రాయల్ కౌరు'లో విమానాశ్రయంవద్దకు వచ్చారు. వీరి పెద్దకుమార్తె పెట్రీషియా (ఈమె నామధేయం ఇప్పుడు లేడీ బ్రబోర్న్), అల్లుడు లార్డు బ్రబోర్న్ వచ్చి వీరిని సాగనంపారు.

జార్జిరాజుతరఫున లార్డు చార్లీ, ఇండియా సహాయమంత్రి ఆర్థర్ హెండర్సన్ గారలుకూడా విమానాశ్రయంవద్దకు వచ్చారు. సరిగా ఇదేసమయాన మంత్రివర్గసమావేశం జరుగుతున్న కారణంచేత ఇండియా మంత్రి లార్డు పెథిక్ లారెన్సు వచ్చి మౌంట్‌బాటెన్, దంపతులకు వీడ్కోలు చెప్పడానికి వీల్లేకపోయింది. ఆయన తరఫున ఆర్థర్ హెండర్సన్ వచ్చాడు.

విమానం బయలుదేరడానికి పూర్వం మౌంట్‌బాటెన్, దంపతులు విమానాశ్రయంలోని 'బ్రీఫింగ్ ఆఫీస్'కు వెళ్లి తమ ప్రయాణసమయంలో వాతావరణపరిస్థితి ఎలా వుంటేదీ అడిగి తెలుసుకున్నారు. వీరి ఇంటిలో పనిచేసే అనేకమంది నౌకర్లు సాగనంపడానికి విమానాశ్రయంవద్దకు వచ్చారు. ఈ నౌకర్లందరికీ మౌంట్‌బాటెన్ దంపతులు వెళ్లివస్తామని చెప్పారు.

మౌంట్‌బాటెన్ సతి పెంపుడుకుక్కకూడా వీరితో భారతదేశానికి ప్రయాణమై వెళ్లనుంది.

వీరు ప్రయాణంచేస్తున్న విమానం ఈ రాత్రికి మాల్టాలో ఆగుతుంది. శనివారం నాటికి న్యూఢిల్లీ చేరుతుంది.

కొత్తవైస్రాయి, పాతవైస్రాయి ఇద్దరూ భారతదేశంలో కలుసుకునే ఆచారం ఇదివరకు వుండేదికాదు. కొత్తవైస్రాయి దేశంలో అడుగుపెట్టేటరికే పాతవైస్రాయి ప్రయాణం సాగిస్తుండేవాడు.

ఈ సారి ఆచారానికి భిన్నంగా జరుగుచున్నది. కొత్త వైస్రాయి మౌంట్

2 వ పేజీ చూడుడు

"తృతీయ సంగ్రామం ఇంక తప్పదు"

ట్రూమన్ ప్రకటనపై ఈజిప్షియన్ ప్రముఖుని వ్యాఖ్య

కైరో, మార్చి 20: గ్రీసు, టర్కీదేశాలకు సహాయంచేయవలసిందిగా అమెరికా అధ్యక్షుడుచేసిన ప్రకటనపై ఇక్కడ ఎవ్వరూ తమ అభిప్రాయాన్ని ఇంతవరకూ ప్రకటించియుండలేదు. ఈ జిప్షియన్ శాసనసభలో ప్రతిపక్షనాయకుడు ఫిక్రీ అబాజా బేట్రూమన్ ప్రకటన ఫలితంగా రష్యా ఇరాక్, ఇరాన్, ఇతర అరబ్ రాజ్యలవైపుకు తనదృష్టిని మళ్లిస్తుందని అన్నారు. "తృతీయ సంగ్రామ భేరి మ్రోగింది. మరో యుద్ధం సాధ్యం అనేవిషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలు ఉండ నవసరంలేదు" అని కూడా ఫిక్రీట్రూమన్ ప్రకటన అంతరార్థాన్నీ వెల్లడించాడు.

"అమెరికాయే ముందు దెబ్బ కాచుకోవాలి"

ఇండియానా పోలిస్, మార్చి 20: "ఈద ఘోరాక్రమణ జరిపేవారుయూరపులోగాని, ఏషియాలోగాని ఉండవచ్చు. కాని వారు ఏఖండంలో ఉన్నా ముందుగా అమెరికాయే దురాక్రమణకు గురిఅవుతుంది. అమెరికాను జయిస్తే ప్రపంచాన్ని జయించినట్లే. ప్రపంచాధిపత్యం లభించి తీరుతుంది. అమెరికాపై దాడి ఉత్తరధ్రువంవైపుగా జరగవచ్చు." అని అమెరికా సైమానిక దళాధికారి జనరల్ జార్జి సి. కెన్నగారు ఇవాళ ఇక్కడ అమెరికా నావికదళసభలో ప్రకటించినాడు.

యూరప్‌లో 10 లక్షల రహస్య రష్యన్ సైన్యం

ఏక్షణానికైనా యుద్ధానికి సిద్ధంగా ఉంది

వాషింగ్టన్, మార్చి 20

"దాదాపు 10 లక్షలమంది రష్యన్ సైనికులను యూరప్‌ఖండ దేశాల్లో రహస్యంగా అట్టి పెట్టి పోషిస్తోందనీ, యూరప్ పరిస్థితిని గురించి అమెరికన్ రాజకీయాల్లోనూ కాంగ్రెసులోను అసంతృప్తి ప్రబలడాని కిదే ప్రధాన కారణమని తెలుస్తోంది.

ఒక్క జర్మనీలో 4 లక్షల 50 వేల సైనికులను రష్యా ఉంచింది, అమెరికా మాజీ అధ్యక్షుడు హెర్బర్టు హూవరు అన్నట్లు, అమెరికన్ సెనెటు సభ్యులు తెలియజేస్తున్నారు.

అత్యంత ఆధునికమైన మారణాస్త్రాలతోటి, తగిన మందుసుండు సామానులతోటి, ఆహారము మొదలగు తదితర వస్తువులతోటి యీ సైన్యాన్ని రష్యా పోషిస్తోంది: ఈ సైన్యాన్ని యూరప్ యూగోస్లావియాలంతటా చిన్న చిన్న దళాలుగా నేర్పరచి వుంచుగా ఉంచబడినాయని, ముప్పది రోజుల్లోగా పెద్ద యుద్ధసైన్యంలాగా తయారుచేయడానికి వీలుగా ఉంటాయని తెలుస్తోంది.

చైనా అంతర్యుద్ధ ఉధృతం

మూడుమాసాల్లో కమ్యూనిస్టుల జయించగలమని ప్రభుత్వసేనల ఆశ

నాన్‌కింగ్, మార్చి 20: నిన్న పతనమైన యూనాన్‌నగర ముట్టడిలో కనీసం ప్రభుత్వ సైనికదళాలు ఐదైనా పాల్గొని ఉంటాయని తెలుస్తోంది.

సుప్రసిద్ధమైన (కేవ్) నగరంనుంచి ఆగ్నేయదిశకి చెందిన కమ్యూనిస్టు నాయకులందరూ తరలివెళ్లారు. నగరంనుంచి ఆహారసామగ్రి, తదితర వస్తుసంచయము తొలగింపబడిందని నాన్‌కింగ్ నగరానికి చేరే వార్తలనుబట్టి తెలుస్తోంది.

యూనాన్‌కు ఉత్తరదిశగా ఎక్కడో పర్వతప్రాంతాల్లో చైనా కమ్యూనిస్టు నూతనంగా మరియొక రాజధాని నేర్పరచుకొన్నారు. అంతర్యుద్ధానికి సంబంధించిన వార్తలను యీ నగరం నుంచే రేడియోద్వారా బ్రాడ్‌కాస్టు చేశారు. కాని యూనాన్ పతనాన్నిగురించి ప్రస్తావించి చేయలేదు.

యూనాన్ పతనం కావడం ప్రభుత్వ సేనలకు ప్రాముఖ్యమైన విజయమేనని, కమ్యూనిస్టుల తిరుగుబాటు రాజకీయ విధానంవల్లనే యీ విజయం లభించిందని చైనాప్రభుత్వ వార్తాపత్రిక వ్రాసింది.

13 సంవత్సరాలనుంచి తమరాజధానిగా ఉంటున్న యూనాన్‌నగరం పతనమైనప్పటికి, ఉత్తరచైనాలోని పాంటంగ్ పూనాన్, హోపైప్రావిన్సు షాంటుంగ్ మంచూరియా మొదలగు ఆగ్నేయప్రాంతాలలో కమ్యూనిస్టు సైన్యాలు చాలా ఉధృతంగానే పోరాటం సాగిస్తున్నాయి; కనీసం రెండుప్రాంతాల్లోనైనా జయం సాధించి ఉంటాయని తెలుస్తోంది.

(3 వ పేజీ చూడుడు)

ఇండో చైనా యుద్ధం కారణంగా రమాడియర్ మంత్రివర్గపతనం

పారిస్, మార్చి 20: రమాడియర్ మంత్రివర్గపతనము అనివార్యమనే ఫ్రెంచి రాజకీయ వర్గాలవారందరూ భావిస్తున్నారు. రేపు రమాడియర్ తిరిగి తన మంత్రివర్గంలో విశ్వాసం ప్రకటింపవలసిందని ఫ్రెంచి జాతీయ అసెంబ్లీని కోరుతారు. కమ్యూనిస్టులు ఈ తీర్మానానికి ప్రతికూలముగా వోటుచేస్తారు. ఇప్పటిమంత్రివర్గం ఇండోచైనా విధానాన్ని వీరు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. ఇండో-చైనాయుద్ధ నిర్వహణకు అవసరంగా సైనికశక్తిని మంజూరు చేయవలసిందని మంత్రివర్గం కోరుతుంది. తెచిమోరోకను మన్నింపమని కమ్యూనిస్టులు స్పష్టంచేసినారు. కమ్యూనిస్టుపక్ష సభ్యులుగాని ఇతరప్రతిపాదనకు ప్రతికూలముగా వోటుచేసేపక్షంలో తాను రాజీనామా ఇస్తానని ప్రధాని రమాడియర్ ప్రకటించి ఉన్నాడు. కమ్యూనిస్టులు ఇంతవరకు తమ నిర్ణయాన్ని మార్చుకొనలేదు.

రమాడియర్ రాజీనామా ఇచ్చేపక్షములో జాతీయసభాధ్యక్షుడు ఆరియాల్ పూర్తి సోషలిస్టుమంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా లియాన్ బ్లూంను కోరవచ్చునని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఫ్రెంచి విదేశాంగమంత్రి బిడాల్టు ప్రస్తుతం మాస్కోలో ఉన్నాడు. వారు అవసరంగా పారిస్‌కు తిరిగి రావలసివస్తే, అందుకుబదులుగా మాస్కోలో ఒకఫ్రెంచి విమానాన్ని సిద్ధంగా ఉంచినారు.

నేటి జాతీయఅసెంబ్లీ సమావేశములో ఇండోచైనాపై చర్చ జరిగింది. ప్రధాని రమాడియర్ చాలా ఉద్రేకంగా మాట్లాడారు. "కమ్యూనిస్టులుగాని సైనికశక్తుకు

(2 వ పేజీ చూడుడు)

B
భారత్ బ్యాంకు లిమిటెడ్
చైర్మన్- సేఠ్ రామకృష్ణ దాల్మియా.

అనుమతి పొందిన మూలధనం	రూ. 8,00,00,000
చందాచేయబడిన మూలధనము	రూ. 4,02,61,640
చెల్లించబడిన మూలధనము	రూ 2,01,37,175
31-3-46 తేదీ వరకు రిజర్వులు	రూ. 30,00,000

మొత్తము వ్యాపారము రూ. 30 కొట్లకు మించినది.
ప్రజా విశ్వాసమునకు ప్రబల నిదర్శనము
"ROCKBANK"
292 ఆఫీసులు ఇండియా అంతటను కలవు
అన్ని రకములైన బ్యాంకింగు వ్యాపారము నిర్వహించును.
ఆర్. కె. జెయిన్, డిప్యూటీ మేనేజింగు డైరెక్టర్.
రామసాహై బాల్, మేనేజరు.
హెడ్డాఫీసు:- 6, దర్యాగంజ్, ఢిల్లీ.

ORIGINAL YALI MARK DIAMONDS
No. 15825
REGISTERED TRADE MARK
ఒరిజినల్ యాలీ మార్కు వైరాలు
మా
చేకొందిన అర్జున వైరాలు.
ప్రసిద్ధికెక్కిన యాలీస్టార్ వైరాలు
(రంగూన్ డ్యాయంటీ డైమండ్సు)
పి. టి. సి. అర్జున్ పెంపునే గమనించండి.
విలాసమంత:
కే. జగన్నాథ్ చెట్టి అండ్ కంపెనీ,
షరాఫ్ & జాయింట్
తిరుచినాపల్లి.

గంటల పంచాంగం

వ్యయ సం॥ ఫాల్గున బ॥ అమా॥
1947 సం॥ మార్చి 22 శనివారం
శ॥అమా॥ రా 10-8 పూర్వా ప 1-24 వర్జ్యం రా 10-59 ల 12-35 కు.

సర్వజిత్సంవత్సర చైత్రమాసము
శు॥ప్రథమ మార్చి 23 ఆదివారం
ఆ॥ప్రథమ రా 9-10 ఉత్తా ప1-21వర్జ్యం రా 1-9 ల 2-43 కు.

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ ఫాల్గున బ॥ అమా॥
శనివారము

అఖిలఆసియా దేశముల సభ

శనివారము ఢిల్లీయందు జరుగనున్న అఖిల ఆసియాదేశముల మహాసభ మహోత్కృష్ట సమావేశమనుటకు సందేహము లేదు. అది ఈమధ్య జరిగిన ఏ ప్రపంచ సమావేశమునకు ప్రాముఖ్యత యందుగాని, ప్రయోజనమునందు గాని తీసిపోదు.

ఒకప్పుడు భారతదేశము తన ఇరుగుపొరుగు దేశములన్నిటితోను సర్వతోముఖమైన సన్నిహిత సంబంధము కలిగియున్నది. కాని తనతోబాటు ఈ దేశములనేకము పరాధీనమగుసరికి, చిరకాలముగ ఏర్పడిన బాంధవ్యము తెగిపోయినది. ఒకరివిషయము మరొకరికి అగోచరమైనది. దీని కంతకు బాధ్యత పరాయిప్రభుత్వముది. కాని ఈ దేశము లన్నిటియందు తిరిగి జాతీయభావము వికసించుటతో పూర్వసంబంధములు స్మృతికిరా మొదలిడినవి. తమందరికి భూగోళరిత్యానే గాక, తదితరముగాకూడ అనేక విషయములందుఏకత్వమున్నదనిగుర్తింపబడినది. తామందరు శ్వేతజాతుల ఆధిపత్యముక్రింద యుంటిమన్న అంశము పరస్పర సానుభూతికి, సహకారమునకు మరింత తోడ్పడినది.

పరాధీనమున నున్నఆసియా దేశములన్నియు స్వాతంత్ర్యసిద్ధిని పొందనున్నవి. ఈ దేశములు ఆసియాసమస్య లందేగాక, ప్రపంచ సమస్యల పరిష్కారమందు ముఖ్యపాత్ర వహింపనున్నవి. ప్రపంచ జనసంఖ్యలో సగము కన్న ఎక్కువ ఆసియావాసులది. ఇట్టి మహోత్కృష్టమైన సమావేశము తమదేశమునందు జరుగుచున్నందుకు, తమ ఆహ్వానమును, ఆతిథ్యమును అంగీకరించినందుకు భారతీయులు గర్వించుటే గాక, కృతజ్ఞతాభివందనము లర్పించెదరు. ఒకప్పుడు భారతదేశము ఆసియాకంతకు విజ్ఞానవిషయములందు నాయకమణిగా నుండెను. అపుడు ఆధ్యాత్మిక పునరుజ్జీవనమునకు బుద్ధుని ప్రసాదించినది. నేడు గాంధీని ప్రసాదించినది. ఈ సమావేశము తలపెట్టిన ప్రపంచవ్యవహారముల భారతసంఘమును అభినందింపవలసియున్నది.

కేంద్రశాసనసభ ముస్లిములీగు పక్షము ఈ మహాసభను బహిష్కరించ తీర్మానించినది. దానికి కారణములను తెలియజేసినది. అది వారి సంకుచితదృష్టికి నిదర్శనము. మహాసభ కార్యవర్గ ప్రకటన, లీగ్ ప్రకటన ఎంత సత్యదూరమైన అంశములతో కూడినదో తెలియజేసినది. ఈ సందర్భమున కూడ లీగు తన సంఘతత్వమును వదలలేకపోయినది. ముందుముందు ఆసియా ప్రజలకు నాయకత్వము వహించవలెనను కాంగ్రెసు "ఉద్దేశమును" ప్రచారము చేసేనిమిత్తము ఈ ఆసియా మహాసభ ఏర్పరుచబడినదని లీగువారు తెలుపుచున్నారు. ప్రపంచ వ్యవహారముల భారత కాన్సిలుకూడ విదేశములలో కాంగ్రెసు ప్రచారమునకు ఉపయోగింపబడినదనుటకు వెనుదీయలేదు. ఈ సంస్థ నిర్మాణచరిత్రను పరిశీలించినవారికి, దీనికేకే రాజకీయ పక్షముతోను సంబంధములేదని తెలియగలదు. కాంగ్రెసు నాయకులందరు కారాగారములందున్నపుడు అది స్థాపింపబడినది. ఆసియా దేశములసభను జరుపుటకు 1946 సం॥ మే మాసమునందే నిర్ణయించినది. దాని సన్నాహమునకు ఏర్పడిన కమిటీసభ్యులు ఏ ఒక్క రాజకీయ పక్షమునకు చెందినవారు కాకపోవుటేగాక, పాండిత్యమునకు ప్రసిద్ధులైన అనేకమంది మహామ్మదీయులున్నారనిగ్రహింపవచ్చును. లీగుకు చెందిన ప్రముఖులు లేకపోయిన దానికి వారి ఉత్సాహలోపమే గాని ఇతరులు బాధ్యులు కాదు. పండిత నెహ్రూ స్వయముగా కోరినప్పటికీ ప్రథమమున తనను సంప్రతించలేదని జిన్నాగారు పెడమొగముపెట్టిరి.

కాబట్టి లీగుకుఎక్కువప్రాముఖ్యతలేదను కారణము చేతనే గాని, దేశములోని రాజకీయ విభేదములనుబట్టి ఆసియా దేశముల సభను జరపుటకు ఇది అడ్డను కాదనునది కేవలము పైకి వాదించుటని బోధపడగలదు. వీరి ప్రకటనవల్ల సభాప్రాముఖ్యతగాని, ప్రయోజనముగాని సన్నగిల్లినదని ఆయాదేశములనుండి వచ్చిన ప్రతినిధులు అభిప్రాయపడరు. మతసంబంధమైన ఆప్యాయత చూపుచూ ముస్లిము దేశముల ప్రతినిధులకు చేసిన హెచ్చరిక ఆ ప్రతినిధులను మోసపుచ్చజాలదు. బ్రిటను ఆధిపత్యము తొలగిన పిమ్మట ముస్లిము దేశములన్నియు హిందూ ఆధిపత్యమును ఎదుర్కొనవలసియుండునని క్రిందటి డిశంబరుమాసమున కైరోయందు చేసిన ప్రకటన ఈజిప్టు ముస్లిముల కేమాత్రము ఉత్సాహమునుకలిగించలేదు. ఇపుడు ముస్లిము దేశప్రతినిధులకు కేంద్రశాసనసభ లీగుపక్షము చేసిన హెచ్చరిక ఫలితము అంతకుమించి యుండజాలదు. పాకిస్థాన్ విషయమున ఈజిప్టుప్రతినిధి చెప్పినది గమనింపతగినది. లీగుకు అంతర్జాతీయముగా గౌరవము లభించుటకు దాని ఆశయములే నిరోధకములు. స్వదేశస్థులైనవారినే మతభేదమనుకారణముగ పరాయివారని దేశవిభజనకు పట్టుపట్టుచుండగా విదేశములను సన్నిహితము చేసికొనగలదర్శనశక్తి లీగుకుండుటదుస్సాధ్యము. ఈ సత్యమును ఆయాదేశప్రతినిధులు గ్రహింపకపోరు. కేవలము కాంగ్రెసుకు ఎక్కడ ఘనత వచ్చిపోవునో అనుదుగ్ధ, వికారభాషణములు కేంద్రశాసనసభ లీగుపక్షనిర్ణయమునకు మూలమని వేరేచెప్పనవసరము లేదు.

చౌకరంగమహల్ కాల్పులు

ప్రభుత్వ ప్రకటనము

లాహోరు, మార్చి 19: లాహోరునగరములో చౌకరంగమహల్ ప్రాంతములో మార్చి 5 వ తేదిన పోలీసు కాల్పులను పరించి పంజాబుప్రభుత్వమువారు ఈవిధముగా ప్రకటనము చేసినారు.

"చౌకరంగమహల్ ప్రాంతములో ముస్లిము దుకాణాలకు హిందువులు నిప్పుపెట్టినట్లున్నూ ఆ మంటలను ముస్లిములు ఆర్పడానికి తంటాలు పడుతూఉండగా వారిమీద కొన్ని హిందూ గృహాలనుంచి రుపాకులు ప్రేలుస్తున్నట్లున్నూ సాయంత్రము అప్పుడు పోలీసుస్టేషన్‌కు వర్తమానము వచ్చేసరికి ఒక అసిస్టెంటు సబ్‌ఇన్‌స్పెక్టరు కొంతమంది సాయుధ పోలీసులతో అక్కడికి పంపించడము అయింది. పోలీసులనుకూడా హిందూ గృహాలనుంచి సరిపెట్టి కాలుస్తున్నట్లుగా సబ్‌యిన్‌స్పెక్టరు వర్తమానము చేసినాడు. అప్పుడు మరికొంత పోలీసు సిబ్బందిని అక్కడికి పంపించడము అయింది. తుపాకులు కాల్పవద్దని ఆ యిండ్లవారికి అధికారులు అరిచి చెప్పినారు. ఆ ఆజ్ఞలను వారు మన్నించలేదు. అప్పుడు అక్కడికి లాహోరు డి. ఐ. జి. కూడా కొంతపోలీసు బలగముతో వచ్చినాడు. తుపాకులు కాలుస్తున్న రాంపెట్టమాల్ ఇంటిమీదికి పోలీసులను ఎక్కవలసిందిగా ఉత్తరువులు చేసినారు. ఇద్దరు పోలీసులు ఆ ఇంటిమొదటి అంతస్తుకు ఎక్కినారు. ఖాకీదుస్తులతో ఉన్న ఒకమనిషి సాదా దుస్తులతో ఉన్న మరొకరి ఉత్తరువుల ప్రకారము తుపాకిని పేలుస్తున్నాడు. పోలీసులు ఆయింట్లో చాలామందు గుండు సామానులను పట్టుకొన్నారు. ఆ ఇంటి వెనకవైపు దర్వాజా గుండా ఆయింట్లోవారు అందరున్నూ అదివరకే పారిపోయినారు. రంగమహల్ ప్రాంతాలకు డి. ఐ. జి. రాగానే మండుతూఉన్న ఇండ్లమీద నూనె చిమ్ముతున్న నల్గురు ముస్లిములను అరెస్టు చేసినారు. రామ్ దిట్టమాల్ ఇంట్లోనుంచి వచ్చిన తుపాకి గుండ్లవల్ల అయిదుగురు ముస్లిములు గాయపడినారు. రాత్రి ఏడుగంటలకు ఆ ప్రాంతాలనుంచి పోలీసు బలగము వెళ్లిపోగానే ఒక ముస్లిము దుకాణాన్ని దోచివేయడమున్నూ ఒక ముస్లిమును కొట్టి చంపివేయడమున్నూ జరిగింది. అప్పుడు పోలీసులు తిరిగివచ్చి కాల్పులు సాగించినారు. నల్గురు హిందువులు కాల్పులవల్ల చచ్చిపోయినారు. ఇద్దరికి గాయాలు అయినవి. రాంపెట్టమాల్ మార్చి 24 వ తేదీవరకున్నూ పత్తాలేకుండాపోయినాడు. ఆతరువాత అతనిని మెహర్‌చంద్ నూపట్టుకొని కోర్టుకుతీసుకొరాగా హిందువులు తమను కొట్టినారనే కారణముతో ముస్లిము అల్లరి మూకవచ్చి తమ దుకాణాలకు నిప్పుముట్టించినట్లున్నూ తమ ధన ప్రాణాలను కాపాడుకొనే నిమిత్తము రివాల్వరును పేల్చినట్లున్నూ నాబ్యూలము యిచ్చినారు. పోలీసుల మీద కాల్పులు జరిగిన విషయము యథార్థమే ననీ ఆ కాల్పులు సాగించినవారు ఎవరో తమకు తెలియదనీ చెప్పినారు.

ఈ విషయములో దర్యాప్తు ఇంకా జరుగుతూ ఉంది.

బ్రిటిష్ సేనల ఉపసంహారం

[1 వ పేజీ తరువాయి]

చాలా స్వల్పమైందనే సేనవలసివస్తుంది. ఆనాడు జర్మన్ దండయాత్రా ప్రమాదాన్నుండి, ఆత్మరక్షణచేసుకోడానికై యీ దేశాన్ని శత్రువుకేంద్రంగా చేయవలసి వచ్చింది. బ్రిటిషు సాయుధ సైనికదళ నిర్మాణానికి తర్జీదుకు పరిపాలనా నిర్వహణకు బ్రిటను యింకా స్థావరంగానే ఉన్నది.

ఆ తరువాత, విదేశ రాకపోకల పరిరక్షణ విషయంకూడా ప్రధానమైంది. ఈ సైనికదేశ రాకపోకల సౌకర్యం లేకుంటే, మనం జర్మనీపైఅంతమనిజయాన్ని సాధించి ఉండేవారముగాదు అనిదేశాలలో బ్రిటిష్ సైన్యాల ఉనికిని, మిలిటరీ ఒప్పందాలను సరించి ప్రస్తావిస్తూ అలెగ్జాండరు యిలా అన్నాడు.

"నాజీతత్వం తిరిగి తలఎత్తగలిగిఉన్నట్లయితే, జర్మనీలో తీవ్ర అసంతృప్తికల్లోలం సంభవించి ఉండేది. జర్మనీలోఉన్న మన ఆక్రమణ సైన్యాల పరిమితిని తగ్గించుమని, యిప్పుడీ సవరణపై సంతకంపెట్టిన వారిలో ఎవరూ సూచించలేదు. అలామన సైనిక పరిమాణాన్ని తగ్గిస్తే మిత్రమండలి కంట్రోలు కౌన్సిల్ కార్యకలాపాలనిర్వహణే దుర్భరం అవుతుంది.

పోతే బ్రిటీ, గ్రీసుయుద్ధప్రయత్నం మొదలగు ప్రాంతాలనుండి బహుశః యీఆర్థిక సంవత్సరాంతంలోగా బ్రిటిషు ఆక్రమణ సైన్యాలు ఉపసంహరించబడవచ్చని ఆశిస్తున్నాం. ఇక పాలస్తీనాలోని బ్రిటిషు సాయుధదళాలను లగ్గించడానికి వీల్లేదు. అంతేగాదు, వీటిసంఖ్యను శక్తిని యింతోధికంచేసి, బలిష్ఠంగా తయారుచేయవలసినా ఉంది. అక్కడ బ్రిటిషుజాతివారిని, పాలస్తీనాప్రజలను రక్షించేందుకు ఈ సైన్యాల ఉనికి అవసరం.

మధ్యప్రాచ్యంలో బ్రిటిషు రక్షణ ఒప్పందాలలో పాలస్తీనా కేవలం ఒక్క భాగం మాత్రమేగాదు. బ్రిటిషుకామన్వెల్తు ప్రధానరక్షణమార్గం యావత్తు మధ్యధరా సముద్రప్రాంతం, సూయెజ్ కాలువద్వారా వ్యాపించింది. ఈమార్గం ప్రక్కనే ఈజిప్టుఉన్నది. ఈజిప్టుతో 1936 బ్రిటనుచేసుకొన్న సంధిఒడంబడిక షరతులో, యీ ప్రాంతంలోని బ్రిటిషు కీలక స్థావరాలను యితోధికరక్షణ చేకూర్చాలనే విషయం, ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి. స్వేచ్ఛగా మళ్లీ ఈజిప్టు నూతన సంధి ఒడంబడిక రచించుకొని, తన్మూలంగా 1935 ఒడంబడిక రద్దుచేయబడేటంతవరకు, మనం 1936 ఒడంబడిక షరతులమీదనే ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుంది. గత 60 సంవత్సరాలుగా బ్రిటన్ తన సైన్యాలను యేయే ప్రాంతాలలో ఉంచిందో, యిప్పుడు ఆప్రాంతాలు యీ సైనికోపసంహరణ విధానంలో వదలివేయబడినాయి.

పోతే జపానులో మన ఆక్రమణ సైన్యాల సంఖ్య చాలా స్వల్పం. డచ్చి, తూర్పు ఇండియా దీవులనుంచి మన సైన్యాలు ఉపసంహరింపబడినాయి. కాని, జపాను ఆక్రమణ మూలం సంభవించిన ఘోర ఫలితాలు సమసిపోయి పునర్నిర్మాణం జరిగేటంతవరకూ శాంతి భద్రతలను రక్షించడానికి హాంకాంగ్ మలయా మున్నగు ప్రాంతాలలోమన సైన్యాల బహు సంఖ్యాకములు ఉండవలసిందే.

బ్రిటిషు ప్రభుత్వ రక్షణ బాధ్యతలను వీలైనంత త్వరగా తగ్గించుకోవాలనే కొందరు ప్రభుత్వసభ్యుల అభిప్రాయంతో నేనేకీభవించగలను. కాని యీ తరుణంలో ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో యిప్పుడున్న బ్రిటిషు సైనిక శక్తిని తగ్గించడం మూలంగా, ప్రపంచశాంతి భద్రతలకు గొప్ప ప్రమాదం సంభవించ గల అవకాశముందుటచే వారి అభిప్రాయంతో నేనేకీభవించలేకుండా ఉన్నాను.

కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంతో ఏకీభవించకుంటే, దానిస్థానే సైనిక పరిమాణాన్ని తగ్గిస్తూ మరొక క్రొత్త విధానాన్ని ప్రవేశపెట్టగూడదు, మనసైనిక శక్తిని క్షీణింపజేయుటకు ఈ సైన్యాలు, సమష్టిరాజ్యసమితి భద్రత సంఘయాజమాన్యంక్రింద ఉంచడానికి బ్రిటిషుప్రభుత్వం ఒప్పందం చేసుకొన్నది "మళ్లీయుద్ధం రాకుండా ఉండాలని మనం కోరితే, ప్రపంచంలో సంపూర్ణశాంతియేర్పడడం మనం వాంఛించాలి. సంపూర్ణశాంతి ఏర్పడడానికి సంపూర్ణ విశ్వాసం అవసరం ఈవిశ్వాసంకుదరడానికి, దురాక్రమణ నరికట్టడానికి భద్రతా సంఘం సమర్థనీయమైనదని ప్రపంచానికి రుజువుచేయడం అవసరం" ప్రపంచదేశాలు సంపూర్ణ ఆయుధవిసర్జన విధానాన్ని అవలంబించేంతవరకు, ఇప్పుడున్న బ్రిటిషుసైనిక పరిమితి తగ్గించేందుకు యేమాత్రము వీలులేదు.

ఫ్రెంచి మంత్రివర్గ పతనం

(1-వ పేజీ తరువాయి)

సంబంధించిన ప్రతిపాదనపై వోటుచేయకపోతే కమ్యూనిస్టు-కమ్యూనిస్టేతరుల విభేదాలు మరింత ఎక్కువ అవుతవి"అని హెచ్చరించారు.

వీట్‌నామ్ నాయకుని అరెస్టు

పారిస్, మార్చి 20: ఫ్రాన్స్‌లో ఉంటున్న వీట్నామ్ రాయబారవర్గ ఉపనాయకుడు డుఆండ్ బాన్ మైగారిని ఫ్రెంచి పోలీసులు ఈరోజు అరెస్టుచేసినారు. వీరు ఇండో-చైనాలో అనేకమంది ఫ్రెంచివారిని చంపించినారని, వీరిని తక్షణం అరెస్టు చేయించాలని ఫ్రెంచిఅసెంబ్లీ సభ్యులు పలువురు సూచించారు. అరెస్టు చేయరాదని కమ్యూనిస్టుసభ్యులు అన్నారు.

అరెస్టు అవడానికిముందు రాయిటర్ విలేఖరి వీరిని దర్శించగా తాము అన్నవస్త్రాలకోసరం, తమప్రజల స్వాతంత్ర్యం కోసరం పోరాడుతున్నామని చెప్పారు. తనకు జెయిలుఅంటే భయంలేదనీ జపాన్ జెయిళ్ళల్లో చాలా కాలం ఉన్నామనీ చెప్పారు.

వీట్నామ్ రాయబారనాయకుడు టి. యన్. డాన్‌గారు తమ రాయబారమునకు చెందినవారిని అరెస్టు చేసినందుకు ఫ్రెంచివలస శాఖామంత్రి మారిస్ వాలెట్‌కు తమఆక్షేపణ తెలియజేసినారు.

కేంద్ర ప్రభుత్వంలో ప్రతిష్టంభన వస్తుందా?

లియాకత్ ఆలీ ఆర్థికబిల్లుల ఫలితం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, మార్చి 20: ఆర్థికమంత్రి లియాకత్ ఆలీఖాన్‌గారు ప్రతిపాదించిన క్రొత్తపన్ను బిల్లులపై కేంద్ర శాసనసభలో పెద్ద ఘర్షణ తప్పనిసరే అవుతుందని చెప్పవచ్చు. కాంగ్రెసు సభ్యులందరూ ఒకవైపు, మిగతా శాసనసభ్యులందరూ మరొకవైపుచేరి ఈ బిల్లులపై ఘర్షణకు దిగేమాట తథ్యం. కేంద్రప్రభుత్వంలోవున్న ఉభయపక్షాలవారూ తమ తమ బలాలను కూడగట్టుకు రావడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తారని లాబీవర్గాలు అభిప్రాయపడుతున్నవి. లియాకత్ ఆలీ ప్రతిపాదించిన ఈ ఆర్థిక బిల్లులను ఇకమీద ప్రభుత్వం తరఫున ప్రతిపాదించిన బిల్లులని చెప్పడానికి వీల్లేదు. కాంగ్రెసు, ముస్లీం లీగు పక్షాలు బహిరంగంగా ఘర్షణకు దిగవలసివస్తుంది.

'స్టేట్స్‌మన్' పత్రిక వ్రాసినట్లు ఆర్థిక వ్యవహారంగా ప్రారంభమైన ఈగడబ రాజకీయరగడగా, చివరకు మతసంబంధమైన రగడగా పరిణమించవచ్చు. ఆర్థికసభ్యుడు ఈబిల్లుద్వారా హిందూ వ్యాపారాన్నే దెబ్బ కొట్టడానికి ప్రయత్నిస్తున్నాడని కొంతమంది రాజకీయవేత్తలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

సర్దార్ మంగళసింగ్‌గారు తెలిపిన ఆక్షేపణ సవ్యమైనదా, అపసవ్యమైనదా అనే అంశంతో ఈ ఘర్షణ ప్రారంభమవుతుంది.

ఈబిల్లులను మంత్రివర్గ పరిశీలనకై నివేదించడానికే ఆర్థికమంత్రి నిరాకరిస్తున్నట్లు ఒకవార్త వినవస్తున్నది. ముందు చెలరేగబోతున్న తుపానుకు ఇదే నాందీప్రస్తావన కావచ్చు.

ఈ వివాదాన్ని వోటింగుకు పెట్టినట్లయితే కాంగ్రెసుకే తప్పక విజయం చేకూరుతుంది. అందులో సందేహ మేమీలేదు. కాంగ్రెసు పక్షానికే కేంద్రశాసనసభలో మెజార్టీవున్నది. మొత్తం 142 మంది సభ్యులలోనూ కాంగ్రెసుకు 60 మంది అనధికార సభ్యులు వున్నారు. 6 గురు కాంగ్రెసు మంత్రులు, నల్గురు కార్యదర్శులు. మొత్తం 70 మంది. ఇద్దరు స్వతంత్ర సిక్కు సభ్యులు, సర్ కోవాజీ జహాంగీర్ గారు, ఏ పక్షానికి చెందనివారు మరొకఇద్దరు వున్నారు. వీరు కూడా కాంగ్రెసు పక్షాన చేరుతారు. లియాకత్ ఆలీగారి పక్షాన 30 మంది లీగర్లు, ముగ్గురు లీగ్ మంత్రులు, ముగ్గురు కార్యదర్శులు, 9 మంది యూరపియన్లు, ఇద్దరు కార్మిక సభ్యులు తప్పక వోటు చేస్తారు. లియాకత్ ఆలీఖాన్ గారు ఓడిపోతామని తెలిసే ఈ ఘర్షణకు దిగుతున్నారని లాబీవర్గాలవా రంటున్నారు. చివరకు ఏవో కొన్ని మార్పులతో ఫైనాన్సుబిల్లు శాసనసభ ఆమోదాన్ని పొందుతుందేమోనని కొంతమంది ఆశ. ఈ మార్పులకు ఆర్థికమంత్రి అంగీకరించడం లేదు. బడ్జెట్‌లో లోటును చివరకు భర్తీచేయకుండానే వదలివేసే సూచనలు కనిపిస్తున్నది.

చివరకు ఈ వివాదం ఈ కేంద్రప్రభుత్వ ప్రతిష్టంభనగా పరిణమిస్తుందా అని కొంతమంది ప్రశ్నిస్తున్నారు.

పరిణమించవచ్చునని కొందరు, పరిణమించదని మరికొందరు విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

చివరకు కొత్త వ్యయనిమిత్తం ఆర్థికమంత్రి డబ్బుపోకార్యాన్ని నిరాకరించవచ్చు నేమోనని అభిప్రాయపడేవారూ లేకపోలేదు. ఈవిషయంలో ఏదైనా అభిశంసన ప్రతిపాదన జరిగితే ప్రభుత్వసభ్యులు అందులో పాల్గొనకపోవచ్చు. ఇప్పుడు ప్రభుత్వంలో రెండుపక్షాలు వున్నవి కాబట్టి, అవిశ్వాస ప్రతిపాదన అంటూ జరిగితే ఒకపక్షంమీద జరగవలసిందేకాని, మొత్తం ప్రభుత్వంమీద జరగడానికి వీల్లేదని కొందరి అభిప్రాయం.

వోటింగులో ఈబిల్లులో ఓడిపోయినట్లయితే, కొంతమంది మంత్రులలో అధికసంఖ్యాకులకు విశ్వాసంపోయినట్లే ఎంచవలసివుంటుంది. నిజానికి అట్టి మంత్రులు రాజీనామా ఇచ్చితీరాలి. మంత్రులు అన్నతర్వాత శాసనసభ్యులందరి విశ్వాసాన్ని పొందవలెగాని, ఏ ఒకపార్టీ విశ్వాసాన్నే పొందివుంటే చాలదు.

మొత్తంమీద ఈ దృష్ట్యా మాన్తే కేంద్ర ప్రభుత్వంలో ప్రతిష్టంభన ఏర్పడే సూచనలే బాహాటమవుతున్నవని లాబీవర్గాల భావన. కొత్త వైస్రాయి చిరాకు కలిగించే సమస్యలలో ఈ కొత్త సన్నాల బిల్లులే మొదటివి కాగలవు. ఆయన అధికారాన్ని స్వీకరించినరోజునే వీటిపై కేంద్ర శాసనసభలో చర్చ ప్రారంభమవుతుంది. మారనట్టిపక్షాన్తో చూస్తే ఈ బిల్లులను ప్రతిఘటించినందువల్ల కాంగ్రెసు ధనవ్యతో ప్రతిష్ఠకే దెబ్బ ఏమానవిస్తున్నది. కమ్యూనిస్టులు, సోషలిస్టులు దానిపై విరుచుకుపడడానికి వీలు ఏర్పడుతుంది.

నాయకుని ఎన్నికకై కాంగ్రెస్ పక్షసమావేశం

సభ్యులు యావన్మందీ హాజరైనారు

రాష్ట్రపతి సమక్షంలో నాయకుని ఎన్నిక

సుబ్రాసు, మార్చి 21:

ఒక శతాబ్దముగా చరిత్ర ప్రసిద్ధమైన ప్రభుత్వభవనమునందు దాదాపు 80 యేండ్లు వచ్చిన ఆంధ్రకేసరి ఆంధ్రనాయకుని భవితవ్యమును నిర్ణయించుటకు మదరాసు శాసనసభ కాంగ్రెసుపక్ష సమావేశం నేడు 3 గంటలకు ప్రారంభమైంది. క్రిందటి పార్టీ సమావేశంవలె నేడు పోలీసు బందోబస్తు ఎచ్చటనూ లేదు. లోపల హాలు మధ్యగా 6 వరసలలో అర్ధచంద్రాకారముగా సభ్యులు వరుసలీర్చి, కూర్చునిరి. ఒక వేదికపై రెండు కుర్చీలు, ఒకటి ఆచార్య కృపాలినీగారికి రెండోది అధ్యక్షుడికి ఏర్పాటు చేయబడినవి. రెండుశబ్దయంత్రాలుకూడా పెట్టాడు. హాలులో ఒక వైపున బ్రిటిషు జాతీయ పతాకము యింకొకవైపున ఒకరెజిమెంటు సేవను తెలుపు ఒక పతాకము హాలుకు ఉత్తర దక్షిణములుగా ఉన్నాయి. గోడలపైని మదరాసు రాష్ట్రము నేలిన గవర్నర్ల చిత్రములు పెద్ద పెద్ద అద్దములు అలంకరింపబడియున్నవి. భవనమంతయు కొవ్వొత్తి దీపములతో వెలుగుచున్నది. హాలులోకి మొదట వచ్చిన సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు. మొదట వచ్చిన శ్రీ శ్రీ వల్లభనేని సీతా మహాలక్ష్మమ్మ. మొదట వచ్చిన మంత్రి శ్రీ బి. వెంకటరత్నంగారు. భవనంఉత్తరద్వారంనుంచి ప్రకాశంగారు కూముహాసునుంచి సభ ప్రాంగణంలోకి వచ్చారు. తరువాత కోటిరెడ్డి, రాఘవమీనన్, రుక్మిణి లక్ష్మీపతి, భాష్యం మున్నగువారు వచ్చారు. శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డిగారు భవనం దక్షిణవైపు ద్వారంనుంచి ప్రవేశించారు. వారి వెంట శ్రీ అవినాశి లింగం యన్, యం. ఆర్. సుబ్బరామన్‌గార్లు ఉన్నారు. ఆయన ముఖాన విభూతిరేఖ పెట్టుకొని చిరునవ్వుతో కన్పించారు. భవనంచుట్టుపట్లా ప్రేక్షకులుగా అనేకమంది ఆంధ్రప్రముఖులు వచ్చారు.

లోపల వచ్చిపోయే శాసనసభ్యులను మీరు నిజమైన ప్రజాప్రతినిధులు అయితే శ్రీ ప్రకాశానికే ఓటుచేయాలి అని ఎచ్చరిస్తున్నారు. సంతకదార్లను చూచి సరిగా వర్తించాలని ప్రకాశంకైజేసి అని కేకలువేస్తున్నారు. తరువాత సంగు గణేశంగారు పదవి వ్యామోహపరులైన శాసనసభ్యులనుగూర్చి ఒక వ్యంగ్యచిత్ర సంపుటిని ప్రచురించారు. అందులో శ్రీ ప్రకాశమును ఒక శిలపై ఎక్కించి కట్టినట్లును పైనించి ఆచార్యకృపలానిఆశ్చర్యచకితుడై చూస్తున్నట్లును రాజీనామానిచ్చిన 5 గురు మంత్రులూ తలొకరాయి ప్రకాశం శిలవద్దగల పెట్టుతున్నట్లును ఉన్నది. తరువాత 3 గంట లయ్యేసరికి శ్రీ కృపలానిగారు సభలోకి వచ్చారు. కాంగ్రెసు శాసనసభ పక్షంలో 197 మందిలో స్పీకరు ప్రెసిడెంటు, శ్రీ మోతే నారాయణరావు మొత్తం నలుగురు అయిదుగురు సభ్యులు తప్ప మిగతా అందరూ వచ్చినారు. డా॥ రాజన్, కామరాజ్ నాడార్ శ్రీ గోపాల రెడ్డిగార్లు ఒక్కసారి వచ్చారు. వచ్చినప్రేక్షకులు చుట్టుపక్కల వున్న గుర్రగద్దెలు చెట్ల నీడను, నాయకుని ఎన్నికఫలితంకోసం చాలా ఆసక్తిగా, ఆత్రంగా ఎదురుచూస్తున్నారు.

ఓమందూరు రామస్వామిరెడ్డిగారు వచ్చినప్పుడు లీగుప్రతినిధి వారిని సందర్శించి పరామర్శించగా పరిస్థితి ఎట్లున్నదని ప్రశ్నించారు. మీపక్షంవారు మీరే సెన్సుతారనీ, వారిపక్షంవారు నారే సెన్సుతారనీ అంటున్నారు. మీరంటే బయటివారికి ఎక్కువతెలియదు కదా, ఒక గంటలో నిజం ఎల్లాగో బయటపడుతుందని మా ప్రతినిధి అన్నాడు. ఆయన తిరువణ్ణామలైనుంచి రమణమహర్షి దర్శనం చేసికొని నిన్ననే వచ్చారు. నిన్ననే తిరువణ్ణామలై నుంచి వచ్చారా అని అడగగా, నేనీసారి వెళ్లడంలో కొత్త ఏమీలేదు, మహర్షి దీవనల కోసం నేను ఎప్పుడు వెడుతూనే వుంటానని నవ్వుతూ లోపలికి వెళ్లారు.

శ్రీ ప్రకాశంగారు గంభీరవదనులై చాలా ధైర్యంతో ఉన్నట్లుగా కనిపించారు, మాప్రతినిధి అభినందించగా, చిరునవ్వునవ్వి లోపలికి వెళ్లిపోయారు.

రాష్ట్రపతి కృపలానీ 3, 30 కి వచ్చి జై జై ధ్వానాల మధ్య లోపలికి వెళ్లారు. వీరు సభలో పర్యవేక్షకుడు మాత్రంగానే వుంటారు. ఎన్నికఫలితం తెలుసుకొందామనే కౌతుకంతో చాలామంది స్త్రీలు కూడా వచ్చారు.

శాసనసభ్యులు 1 గంటకు, శాసనసభ సమావేశం అయిపోవడం తోడనే కార్డ మీద జట్లుజట్లుగ బాంక్వెటింగు హాలుకు వచ్చారు.

రహస్యపు ఓటింగుకోసం భవనంలో ఈశాన్యమూలగా రెండుబల్లలు అడ్డంపెట్టి బాలెటు పెట్టెలు ఏర్పరచారు. పి. నటరాజన్‌గారు పక్షవాతంలో ఉన్నప్పటికీ ఒకమనిషి ఆసరాతో సభకు వచ్చాడు.

అఖిలఆసియా మహాసభ

ముస్లింలీగ్‌వారికి సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 20: అఖిల ఆసియా మహాసభా కార్యవర్గమువారు ముస్లిములీగు అధ్యక్షుడు జిన్నా సహకారాన్ని కోరినట్లున్నూ రాజకీయమయినటువంటిన్నీ వర్గసంబంధమయినటువంటిన్నీ వ్యవహారాలతో ఈ సభవారికి సంబంధములేదని నచ్చచెప్పినట్లున్నూ కేంద్రశాసనసభలో ముస్లిము లీగుపార్టీ సభ్యులకు తెలియచేసినారు. భారతజాతీయ కాంగ్రెసును అంగీకరించడానికోసము ఈ సభ జరుగుతుందనిన్నీ అందువల్ల ముస్లిములీగుపార్టీ సభ్యులు ఈ సభను బహిష్కరించవలెననీ నిన్నటి దినము కేంద్రశాసనసభలో ముస్లిము లీగుపార్టీ సభ్యులు ఒక ప్రకటనము చేసినారు. అందుకు సమాధానము మహాసభా కార్యవర్గమువారు పయివిధముగా తెలియచేస్తూ ఈవిధముగా ప్రకటించినారు.

"అఖిల ఆసియా మహాసభ జయప్రదముగా కొనసాగేటందుకు 1946 వ సంవత్సరము ఆగష్టు మాసములో పండిత జవాహర్‌లాల్ నెహ్రూ జిన్నా సహాయాన్ని అపేక్షించినాడు. జిన్నాకోర్కె ప్రకారము ఈ మహాసభకు సంబంధించిన వివరాలన్నీ జిన్నాకు పంపడమున్నూ జరిగింది. ఆతరువాత జిన్నా ఈవిషయములో శ్రద్ధఏమీ తీసుకోలేదు.

ఈ అఖిల ఆసియా మహాసభ ఆదివారమునాడు ఢిల్లీలో జరుగుతుంది.

ఈమహాసభకు వివిధ దేశాలనుంచీ ప్రతినిధులువస్తూ ఉన్నారు. ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధులు ఇకివరకే వచ్చినారు. ఈజిప్టు ఇరాన్, సిరియా, పాలస్తీనాలనుంచి అరబ్బుల ప్రతినిధులున్నూ యూదుల ప్రతినిధులున్నూ రాగలరు. బర్మా ఆర్థికమంత్రి యున్నూ మరి అయిదుమందిన్నీ యీరోజున వస్తారని తెలుస్తూఉంది. ఈసభలో వైజ్ఞానిక సాంఘిక సమస్యలనుగురించే ప్రతినిధులు చర్చిస్తారు. రాజకీయ విషయాలను చర్చించరు.

కొత్త వైస్రాయి ప్రయాణం

(1 వ పేజీ తరువాయి)

బాలెన్ పాతవైస్రాయి వేవెల్‌ను న్యూఢిల్లీలోనే శనివారం సాయంత్రం కలుసుకోడానికి వీలుగా ప్రయాణపు ఏర

భాషా ప్రయుక్త రాష్ట్రములు

శ్రీ కృపలానీ ప్రసంగం

చెన్నపురి, మార్చి 21: "భాషలను బట్టి రాష్ట్రాలను విభజించటాన్ని గూర్చి నా అభిప్రాయం కొంత సెగటుగా ఉంటుందని నాకు తెలుసు. కాని నేను ఉన్న సంగతి చెప్పకుండా ఉండలేను. భాష ఒక్కటే రాష్ట్రాన్ని తీసుకురాదు. అది ఒక్కటే రాష్ట్రానికి ప్రధానమనుంకాదు. ఈభాషాప్రయుక్త రాష్ట్ర ఆందోళన ఎంత వరకు వెళ్లింపంటే - ఆ కర్నాటకంలోని చిన్న ప్రాంతం-1½ లక్షల జనాభాకల్గిండి-కూర్గు-ప్రత్యేకంగా బ్రతకాలని కోరుతోంది. ఈ వ్యవహారం ఇంతటి అసంబద్ధ గతికిదిగి ఆత్మహత్యాసదృశమౌతోంది. మనమంతా భారతదేశదృష్టితో వ్యవహారాలను చూడాలి. హిందూ సంస్కృతి అనిగాని, ముస్లిం సంస్కృతి అనిగాని, ఆంధ్ర సంస్కృతి అనిగాని, ఉత్తరాది సంస్కృతి అనిగాని, లేదు. అంతా భారతీయ సంస్కృతే. మనమంతా ప్రప్రథమంగా భారతీయులం, ఆద్యంతమూ భారతీయులమే" అని కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలాని నేడు ఉదయం తేనాంపేట కాంగ్రెసుభవన స్థలాల్లో బాపా విద్యాలయ ప్రదర్శనాన్ని ప్రారంభించుచూ చెప్పిరి.

డి. బ. భాష్యం అయ్యంగారు బాపా విద్యాలయ పుట్టుపూర్వోత్తరములు తెలుపుచూ, దానికి 5 లక్షలు కావలెననియు, హరిజనుల సుదర్శించుటకు మహాత్ముని ఆశీస్సులతో ఈ సంస్థ ప్రారంభించబడెననియు, అందరూ సహాయము చెయ్యవలెననియూ చెప్పిరి.

శ్రీ కృపలానిగారు తమ ఉపన్యాసములో ఇట్లుచెప్పిరి:- హరిజనులకని పేరు ఏ విధంగా ఉన్నా ప్రత్యేకసంస్థలు నాకు గిట్టవు. విడిగా ఉండటమనేది నాకు అసలు గిట్టదు. అసలు దీన్ని ఇటుల ప్రారంభించటంలో సంస్థాపకులు గొప్ప తప్పిదము చేసినారు. హిమాలయ సదృశమైన తప్పులు చేయు మహాత్ముడు వీరికి నాయకుడు (నవ్వు) ప్రత్యేక సంస్థలు పెట్టి వారికి మనము అపకారము చేయుచున్నాము. హరిజనులు బీదవారు. అటులనే చాలామంది పేదవారు ఉన్నారు. ప్రత్యేక సంస్థలు ఉండుట మంచిదిగాదని రాజ్యాంగ పరిషత్తులోని నా అనుభవమువల్ల తెలిసినది.

ఎక్కోకాంత చదువుకున్నవారు ప్రత్యేక స్థానములుండుటవల్ల ఈ సభలకు హరిజనులు ప్రాణేచరు. అక్కడనుంచి తమ కులమువారి భుజములపైకి ఎక్కుదురు. ఈ ప్రత్యేకతను అట్లే గుర్తించినగాని వారి నాయకత్వము ఉండదు. వారి నాయకత్వము నిలుపుకొనుటకు వారి ప్రత్యేకత్వమును-బాపుట వారికిష్టముండదు. ఇది ఎంతవరకు వచ్చినదంటే నేను హరిజనుడనై పుట్టిన ఈ స్థానము నాకు ఎంత సులభముగా ప్రాప్తించెడిదని కొందరు బ్రాహ్మణులు అనుకొనుచున్నారు. నాయకత్వం అక్కడ సంపాదించటం సులభంగనుక పార్సీ, ఆంగ్లో ఇండియన్ మున్నగు మైనారిటీ తెగకు చెందిన వారి స్థానము లిప్పుడు భద్రముగా ఉన్నవి.

హరిజనులకు ఇబ్బందులు లేవని నేనన లేదు. హరిజనులతో నాకట్టి సంబంధము లేదు. నేనే కులమును లెక్కచెయ్యను ప్రయి వేటుగాతప్ప ఏమతమునూ అంత కన్న ఖాతరుచెయ్యను. ఏరాష్ట్రమునూ గుర్తించను. నేను ఈ మహా భారత వర్షపౌరుడను. ఈ ప్రత్యేకత్వహంకారం ఎంత త్వరగా పోగొట్టగోన్న మనకంతమంచిది. మనదేశమునకు మోక్షము రాగలదు.

మనిషిగైనవనూ, ఆంధ్రుడైనవనూ, హిందువుడైనవనూ, ముస్లిమైనవనూ పరాయివానికి భారతీయులందరూ ఒక్కటే. మనము గ్రహించి, స్కాచి, ఇంగ్లీషువారన్న ఎట్టి విచక్షణ చెయ్యమో వారూ అంతే. మన మందరము ఒక్కటే అని గుర్తించండి. చరిత్ర ఆదినుంచి ఇది సత్యమై యున్నది. అందువల్ల మతములు, గ్రూపులు, రాష్ట్రములు అని విభజించవద్దు. ఒక గ్రూపు ఏర్పరచి ఒక నాయకత్వం సంపాదించి ఏటికి కోటికి లాను రాచకీయవేత్తల పని పనికిరాదు.

నేను మహాత్ముని నిర్మాణ కార్యక్రమములో నమ్మకమున్నవాణ్ణి. ఆచరణలో పెట్టమనేవాడను. పరిశ్రమల వికేంద్రీకరణము నామతము. పరిశ్రమలు భారీగా ఒక్కవ్యక్తి పెట్టినవనూ, ప్రభుత్వము పెట్టినవనూ ఫలితము నియంతృత్వమే. గనుక కేంద్రీకరణమునకు సమస్యల పెంచును. పట్టణాధికారము ఉన్నత్తతను ప్రసాదించును. రాజకీయ అధికారమునకుతోడు ప్రభుత్వములకు ఆర్థికాధికారము గూడా వచ్చిన నియంతృత్వమునకే దారితీయును. ప్రజాస్వామ్యము నెగ్గవలెనన్న వికేంద్రీకరణము ఉండితీరవలెను. సుందరమూ, జీవవంతమూ అయిన చేతిపరిశ్రమలు వృద్ధిపొందవలెను. భారతీయ సంస్కృతియొక్క సంప్రదాయముల నిలుపవలెను. పాశ్చాత్య ప్రాచ్య సంస్కృతుల కలయిక అని గాడిదగుత్తర వ్యవహారము చెయ్యరాదు. చేతిపనికి ఒక ఆత్మఉన్నది. మిల్లుపని అత్మరహితమైనది. ఆత్మాను సంధానమైనదానియందు నిర్మాత ప్రకృతి ఆనందమును ఇముడ్చును. అందువల్ల దేశీయమైనగ్రామ పరిశ్రమలనే ప్రోత్సహించవలెను.

నేనిట్లన్నానని హరిజనుల ప్రత్యేక సంస్థల పడగొట్టుడనిగాని ప్రోత్సహించవలదనిగాని అన్నానని తలంచవలదు. మా మూలు నూతులు దగ్గరకు రానివ్వనందున ప్రత్యేకబావులు వెలిసినవి. ప్రత్యేక విద్యాలయములు బయలుదేరినవి. ఈ ప్రత్యేకతను నిర్మూలించి అందరితో కలసి మెలసి జీవించుబుద్ధిని అలవరచుకొనుమని నా హితవు."

శ్రీ బచ్చు జగన్నాథదాసుగారు కృపలానీ దంపతులకు వందనము లర్పించుచూ ఈ పాఠశాలలో ఇతర వర్గస్థులకుగూడా ప్రవేశముండునని యు అందువల్ల అశ్యశుని విమర్శకు ఆస్కారము లేదనిరి. సభలో 4 వేల రూ. ఈసంస్థకు విరాళములు ప్రకటించబడెను.

భారత శాసనసభ

సంయుక్తదేశముల చార్టరు

న్యూఢిల్లీ, మార్చి 19: సంయుక్తదేశముల చార్టరునందలి కొన్ని షరతులను అమలుపరుప వీలుసనట్లుచేయు బిల్లు నొకదానిని నేడు భారత ఎసెంబ్లీలో పండిత జవహర్లాల్ నెహ్రూగారు ప్రతిపాదించిరి.

ఇండియా ప్రభుత్వమువారు ధృవపరిచియుండిన చార్టరునందలి 41 షరతు యిట్లున్నది:—

"ఈ నిర్ణయములను అమలుచేయుటకు ఆయుధబలప్రయోగముతో పనిలేని యెట్టి చర్యలు గైకొనవలెనో భద్రతాసంఘమువారు నిర్ణయింపవచ్చును. ఇట్టి చర్యలను అమలుచేయవలసినదని భద్రతాసంఘము మిత్రసంస్థలలో సభ్యులుగా నున్నవారిని కోరవచ్చును. వీనిలో, ఆర్థికసంబంధములను, రైలు, సముద్రము, వైమానికము, పోస్టులు, తంతి, రేడియో మున్నగు సంబంధములను సంపూర్ణముగాగాని, కొంతవరకుగాని ఆపివేయుట, రాజ్యాంగసంబంధములను వదలుకొనుట చేరియున్నవి." ఏ షరతులను అమలుచేయవలసినదని భద్రతాసంఘమువారు కోరెదరో ఆ షరతులను భారతప్రభుత్వమువారు సమర్థముగా అమలుచేయు అధికారమును ఈ బిల్లు ఒసంగును.

సంయుక్తదేశముల సంస్థవారి అధికారములకు స్వత్వములకు సంబంధించిన ఒడంబడికను అమలుచేయు అధికారమొసంగు బిల్లునుగూడ పండిత నెహ్రూగారు ప్రతిపాదించిరి. అ. ప్రె.

మార్చి 18 మొదలు ఖద్దరుపై కంట్రోల్

ధరల స్థిరీకరణ, ఉత్పత్తి అమ్మకాలపై నిర్బంధాలు

చెన్నపురి, మార్చి 19: చెన్నరాష్ట్రంలో ఖద్దరు ఉత్పత్తి అమ్మకాలపై నిర్బంధాలను విధిస్తూ రాష్ట్రప్రభుత్వం మద్రాసు ఖాదీ కంట్రోల్ ఆర్డరు (1947) ను జారీచేసింది. ఈ ఉత్తరువు ననుసరించి లైసెన్సులు పొందకుండా ఖాదీ ఉత్పత్తి అమ్మకాలు నిషేధింపబడ్డాయి.

ఖాదీసేవకు తీసుకోగల అర్హతికమైన మజూరీ రాష్ట్రీయ టెక్స్టైల్ కమీషనరుగానీ, జాయింటు టెక్స్టైల్ కమీషనరుగానీ నిర్ణయించవచ్చును.

ఈ మజూరీప్రకారం ఉత్పత్తి కయిన ఖర్చుపై నూరింట 18¾ వంతులకు మించిన ధరకు వస్త్రములు ఉత్పత్తిఅయిన వస్త్రాన్ని అమ్మరాదు. ఒక్క అమ్మకపు పన్ను మినహా, మిగతాఖర్చులు, అవగా రవానా మొదలైన ఖర్చులను లాభంతోపాటు ఈ హద్దు మించకుండా చేసుకోవాలి.

ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఖద్దరును నేసినవారు ముద్రవేసిన గుడ్డనేగాని ఎవ్వరూ అమ్మరాదు. ముద్రలు వేయుట, మజూరీలు నిర్ణయించుట మొదలైన వివరాలు ఎప్పుడు అమలుజరిగేదీ గెజెట్‌లో ప్రకటించ బడుతుంది. కాని ఉత్తరువు ప్రధానాంశాలుమాత్రం మార్చి 18 వ తేదీ నుంచి అమలు జరుగుతాయి.

స్వంత ఉపయోగనిమిత్తం అన్నికుటుంబాలవారూ స్వయంగా తీసిన నూలును సాలెవారికిచ్చి నేయించుకోవచ్చును.

చేనేతవస్త్రంపై కంట్రోలు

చేనేతవస్త్రం ఉత్పత్తి అమ్మకాలపై నిర్బంధపుటుత్తరువు విధిస్తూ మద్రాసు చేనేతవస్త్ర నిర్బంధపుటుత్తర్వు (1947) అనిమరొక ఉత్తరువు జారీ చెయ్యబడింది. ఈఉత్తరువుగూడా లైసెన్సులు లేకుండా చేనేతవస్త్రం ఉత్పత్తి అమ్మకాలను నిషేధిస్తుంది. ఉత్పత్తికైన ఖర్చుపై నూరింట 18¾ వంతులకు మించకుండా అమ్మాలి. మనరాష్ట్రంనుంచి ఇతర ప్రదేశాలకు చేనేత వస్త్రాన్ని ఎగుమతిచేసే నిమిత్తం నిర్ణయింపబడిన అత్యధిక ధరలే అవసరమైన స్వల్పమార్పులతో వర్తిస్తవి.

మిల్లునూలు కంట్రోల్ ఉత్తరువు

మిల్లులలో తయారైన నూలు అమ్మకానికికూడా కొన్ని నిర్బంధాలను విధిస్తూ మరొకఉత్తరువును జారీచేసి వెంటనే అమలుపరిచారు. దీనికికూడా లైసెన్సులను జిల్లాకలెక్టరువద్దనుంచిగాని, కలెక్టరువల్ల అధికారాలను పొందిన ప్రభుత్వోద్యోగులవద్దనుంచిగాని పొందాలి. అయితే ఈ ఉత్తరువు టెక్స్టైల్ మిల్లులకు వర్తించదు.

చేనేతవస్త్రంపై ముద్రఖర్చులు

చేనేతవస్త్రసహకారసంఘాలవల్ల కాక ఇతరత్రా తయారు చేయబడిన చేనేతవస్త్రంపై ముద్రలు వెయ్యడానికి, వస్త్రంతయారుకయిన ఖర్చులో రూపాయికి పైసాచొప్పున వసూలుచేస్తారు. సహకారసంఘాలు తయారుచేసిన వస్త్రంపై సంఘాల మేనేజర్లుగాని ఇతర ఉద్యోగులుగాని ఎట్టి ఖర్చులేకనే ముద్రలు వేస్తారు.

ఖాదీకమిటీలు

ప్రభుత్వపు ఖాదీవ్యాప్తి కార్యక్రమం అమలు జరుగుతున్న ఏడుకేంద్రాలలోనూ ఏడుకేంద్రఖాదీ కమిటీలను ప్రభుత్వం నియమించింది.

మార్గదర్శకత్వమునకై మంత్రుల ఉన్నతోద్యోగుల చర్య

నాగపురము, మార్చి 19: మంత్రులు, ఉన్నత ప్రభుత్వోద్యోగులు, శాసనసభ్యులు నగరమునందలి ప్రధాన రాజమార్గములను ఊడ్చి శుభ్రముచేసిరి. నాగపురమునందును, రాష్ట్రమునందలియింకొన్నిపట్టణములయందును వీధులూడ్చువారు సమ్మె చేయుచున్నారు.

వీధులూడ్చినవారిలో ప్రధాని శ్రీ రవిశంకర శుక్లా, ఆయన తోడి మంత్రులైనమండ్రునురు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆరోగ్యశాఖ డైరెక్టరు, మంత్రుల పార్లమెంటరీ సెక్రటరీలు, నాగపూరు డిస్ట్రిక్ట్ కమిషనరు, బాబాపు 50 మంది కాంగ్రెసు శాసనసభ్యులు, మిస్టర్ ఎసెంబ్లీ స్పీకరు, ఇంకా చాలామంది కాంగ్రెసు వర్కర్లు కలరు. 8 మంది మంత్రుల నాయకత్వమున 8 జట్లు చీపురుకట్టలు, తట్టలు పట్టుకొని రోడ్లను పరిశుభ్రంచేసిరి. చాలామంది ప్రజలు వీరు చేయుచున్న పనిని తిలకించుచుండిరి. ప్రజలు తమ యింట్లను, వీధులను స్వయముగా ఊడ్చుకొనవలెనని ఆచరణపూర్వకంగా బోధించుటకు మంత్రులు, ఉన్నత ప్రభుత్వోద్యోగులు వీధులూడ్చిరి. అ. ప్రె.

"గతాన్ని మరచి అంతా ఏకంకావాలి"

పార్టీసభ్యులకు ప్రకాశం పంతులుగారి విన్నపం

చెన్నపురి, మార్చి 21:

"గతములో నేను ఎన్నో తప్పులుచేసి ఉండవచ్చు. కాని అవి బుద్ధిపూర్వకముగా చేసినవికావు. అందువల్ల తాము గతాన్ని విస్మరించాలి. గత జలసేతుబంధనం కూడదు. నాతప్పులుఉంటే నన్ను మన్నించండి. కాంగ్రెసుఅధ్యక్షులు చెప్పినటుల మన విభేదాలను విస్మరించి ఒక్కటౌదిమీద నడుచుకుందాము" అని మద్రాసు ప్రధాని శ్రీ ప్రకాశం పంతులుగారు నిన్నరాత్రి 10 గంటలకు మద్రాసు శాసన సభ్యుల కాంగ్రెసుసమావేశంలో 35 నిముషాలసేపు ఉపన్యసిస్తూ విన్నవించారు. సభకు 8½ గంటలనుంచి సభ్యులు రావడం మొదలుపెట్టారు. 10½ గంటలకు 90 మంది దాకా సభ్యులు వచ్చారు.

ప్రకాశం పంతులుగారు సభవారికి ఇటుల విన్నవించినటుల తెలుస్తోంది:—

నేను నాయకునిగా ఎన్నికై, నేటివరకూ మంత్రివర్గం ఎటువంటి కష్టాల నెదుర్కొంటున్నదీ మీ కందరికీ తెలిసిందే. ఈమంత్రివర్గం మూడుమాసాలుదాటి నిల్వబోదని వెనకటి గవర్నరుగారు ఇప్పటి గవర్నరుగారితో చెప్పిపోయారట. అయినా గూడా 11 మాసాలు మేము నెగ్గుకు వచ్చామంటే ఇది మీ అందరి చలవవల్లనే నని నే ననుకుంటున్నాను. నేనేమో ఎవరికీ ఆంతర్యం ఇవ్వనని, ఏమీ చెప్పనని, ఏదో మడిగట్టుకు కూర్చుంటానని ఒక అభిప్రాయం కొందరు సభ్యులలో వ్యాపించినట్లు నాకు తెలిసింది. నాకు అహంకారం జాస్తి అని గూడా కొందరు అన్నారు. మనిషిఅయి పుట్టాక ప్రతివాడికి కొస్తో, కూస్తో అహంకారం ఉండకతప్పదు. మనకేమిటి మన్ని పుట్టించిన ఆబ్రహ్మకు గూడా ఇది తప్పలేదు. నేనేమీ తప్పులు చెయ్యలేదనిగాని ఎవ్వరినీ నొప్పించలేదనిగాని అనుకోవడంలేదు. ఎన్నోతప్పులు చేసి ఉంటాను. అవి బుద్ధిపూర్వకంగాదని విన్నవిస్తున్నాను. మీరంతా గతాన్ని విస్మరించి, నన్ను మన్నించవలసిందని వేడుకొంటున్నాను. నన్ను క్షమించమంటున్నాను.

మనలో మనకు ఎన్నో విభేదాలువచ్చినవి. పోయినవి. అంతా కలిసికట్టుగా సర్దుకొని వ్యవహరిస్తూ వచ్చాము. ఇప్పుడు గూడా వ్యవహారం ముదిరి మనం కలిసి పనిచెయ్యలేము అనేస్థితి ఏమీరాలేదు. పొలసీలన్నీ మిమ్మల్ని సంప్రదించి చెయ్యనివేమీలేవు.

గ్రూపులనేవి ఉండటం నిబంధనలకు వ్యతిరేకమైనా అనివార్యమైపోయినయ్. శ్రీ చిక్కావీరాస్వామిగారి మంత్రిపదవి ఖాళీఅయినపుడు మా ఆంధ్ర మిత్రులలో ఒక ముఖాకు చెందినవారికి ఇవ్వాలని నేను కాయశక్తులా పాటుపడ్డాను గాని అది సాధ్యపడలేదు. గతానికి వగచి ప్రయోజనంలేదు. ఇప్పుడు మనమంతా ఆచార్య కృపలానీ చెప్పినట్లు నడుచుకొని కాంగ్రెసు ప్రతిష్టను, శిక్షణను నిలిపి మనరాష్ట్ర గౌరవాన్ని దక్కించుమని ప్రార్థిస్తున్నాను.

నేనెన్నడూ రాజీకి విముఖుడనుగాని మొన్నరాత్రి వెంకట్రావు, గోపాలరెడ్డి, పళ్లంరాజుగారలను పిలచి మాట్లాడాను. వారు డా॥ రాజన్‌నూ, కొమరాజును పిలవమన్నారు. వారికి కబురంపాను. కొమరాజుగారు రాలేదు. ఆయన్ని సంప్రదించి మళ్లీ నాకు కబురుచెబుతామన్నారు.

ప్రకాశంగారు: ఇకనైనా మించింది లేదనీ ఆఖరు క్షణందాకా తాము రాజీమార్గాన్ని వదులుకోమని శ్రీ అన్నాప్రగడ కామేశ్వరావుగారికి బదులుగా చెప్పిరి.

అన్నామలై పిళ్లైగారు శ్రీ రాజగోపాలాచారి ఏమైనా సందేశం పంపించారా అనగా పంపించారనీ, విభేదాలు విస్మరించి తమను బలపరచ వలసిందని అందులో ఉన్నదనీ ప్రకాశంగారు చెప్పినట్లు తెలుస్తోంది.

శ్రీ కాశేశ్వరరావుగారు సుబ్బరాయనుగార్ని పిలిపించి అందలి నిజా నిజాలను తేల్చవలసినట్లు కోరారు.

తుదకు సభ్యులను జాగ్రత్తగా ఆలోచించి కలసి పనిచేసే విషయం ఆలోచించమని పంతులుగారు విన్నవించాక ప్రొద్దుపోయి సభ ముగిసింది.

సంతకందార్ల సభ

సంతకందార్లసభ 6 నుంచి 9 గంటలదాకా నిన్న సాయంత్రం రాయపేటలో జరిగింది. 108 గురు సభ్యులు వచ్చారట. శ్రీ వైద్యనాథ అయ్యరుగారు, శ్రీ కళా వెంకట్రావుగారలు ఇకనెనకనుంచి తాము పోతున్నదారికి తిరుగు లేదనీ, అందరూ ఓమందూరు రామస్వామి రెడ్డిగారినే నాయకునిగ ఎన్నకోవలసిందనీ ప్రసంగాలు చేశారు. తర్వాత కొంత చర్చ జరిగింది. ఎవరు ప్రధాని ఎవరు మంత్రులు అనే సమస్య వచ్చిందట.

అన్నామలై పిళ్లైగారు ఆలోచించి సుబ్బరాయనుగారిని ప్రధానిగానూ, రెడ్డిగారిని నాయకునిగానూ పెట్టుకుంటానని ఒక ఒప్పందం జరిగినట్లునూ ఇప్పుడు రెడ్డిగారు జాన్ని కాదని తేనే ప్రధానిగా ఉంటానంటున్నట్లునూ, ప్రధాని అయిన వారు చేశే మంతా తెలిసి నల్గురినీ కూడగట్టుకు రాదలచినవారుగా ఉండాలనీ వాదించినట్లు తెలుస్తోంది.

రామస్వామిరెడ్డిగారు తమను నాయకునిగా ఎన్నుకొనేవారికి తమయందు సంపూర్ణ విశ్వాసం ఉన్నవారే తమను ఎన్నుకోవచ్చుననీ, విశ్వాసంలేనివారు తమను ఎన్నుకో నవసరములేదనీ, ప్రధాని, మంత్రి పదవులు పెద్ద సమస్యలుగావనీ, హైకమాండు ఎల్లా చెబితే అట్లా నడిచేవారమే గాని తాము వ్యతిరేకంగా పోయేవారము కామని చెప్పినట్లు తెలుస్తోంది.

మరికొందరు మాటలాడినమీదట రామస్వామిరెడ్డిగారికే సంతకందార్లు ఓటు నివ్వడానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది.

కృపలానీ ఆగవనం

ఆచార్య కృపాలినీగారు నేడుదయం బెంగుళూరు మెయిలులో 6-25 గం. సెంట్రలుస్టేషనులో దిగినపుడు, వి. భాష్యం అయ్యంగారు, మంత్రి రాఘవ మీననుగార్లు, డా॥ సుబ్బరాయను, మోటూరు సత్యనారాయణ మున్నగువారు స్వాగత మొసంగిరి. వెంటనే వారు అడయారులో, రామచంద్రనుగారి యింటికిపోయి, స్నానపానాదులుచేసి, 8-30 గంటలకు తేనాంపేట కాంగ్రెసు భవనమునందు పారిశ్రామిక ప్రదర్శనము తెరచుటకు వచ్చిరి. త్రోవలో ప్రకాశంగారివద్దకు బోయి, వారితో కలసి వచ్చిరి.

అడయారులో వారింటివద్దకు ఉదయం 12 గం॥ లోపల ఎ. కాశేశ్వరరావు, ఆ. గోవిందాచారిగార్లు వారిని చూసిరి.

కృపలానిగార్కి కొద్దిగ జ్వరంతగిలినట్లు. రామచంద్రనుగారు తెలిపిరి.

చైనా అంతర్యుద్ధం

(1 వ పేజీ తరువాయి)

యూనాన్ నగరంతో ప్రభుత్వ వర్గాలు కొంత సంతోషంతో పొంగిపోయినప్పటికి యుద్ధరంగంలో కమ్యూనిస్టు సైన్యాలను అణచడం అంత తేలికగాదని, యింకా ఎన్నో అవరోధాలను ఎదుర్కోవలసి ఉందని గట్టిగా భావిస్తున్నారు. ప్రధానమైన నగరాలనుంచి, పట్టణాలనుంచి, కీలక స్థానాలలోఉన్న రాజబాటలు రైలుమార్గాలనుంచి, కమ్యూనిస్టులను క్షుగ్రామాల్లోకి, పర్వతప్రాంతాలలోకి తరిమివేయడమే ప్రభుత్వసైన్యాల తక్షణకర్తవ్యమని కమ్యూనిస్టు మూలశక్తిని ఛేదించి, యీ మార్గంగా వారిని తుదకు గొరిల్లాయుద్ధాల క్రింద తయారుచేస్తే, అప్పుడు వారిని అదుపులో పెట్టడం తేలికైనపనియని, చైనా ప్రభుత్వం భావిస్తున్న దనడానికి చాలా నిదర్శనాలు కన్పడుతున్నాయి.

"మాదుసెలల్లోగా కమ్యూనిస్టు ప్రధాన సైనికదళాలను ఓడించగలమని చైనాప్రభుత్వసైన్యాలు ఊహిస్తున్నాయి. ఒక వేళ యీ సైనికదళాల ఓటమి సంభవించినా, కమ్యూనిస్టు గొరిల్లాదళాల విజృంభణ నరికట్టడం అసాధ్యము. చైనాభూభాగంలో యీ అంతర్యుద్ధం ఎన్నాళ్లు సాగుతుందో చెప్పడం సాధ్యపడదు" చైనా సర్వసైన్యాధిపతి చెకాంగ్ ప్రతికాప్రతినిధుల సమావేశంలో అన్నాడు.

"సంధిరాయబారాలు సాగుతున్న కాలంలో, మిలిటరీ చర్యలకు మేము ముందంజవేయలేదు. కాని, రాయబారాలు విఫలంగావడంతో, చైనాసమస్యా పరిష్కారానికి యుద్ధంతప్పలేదు. గత్యంతరం లేదనే నిశ్చయానికి మేమువచ్చాం. కమ్యూనిస్టులతో మేము సాగించే పోరాటంలో అన్యుల సహాయాన్ని మేము అపేక్షించదలచలేదు. కమ్యూనిస్టులపై మేము సాగించదలచిన సార్వత్రిక దండయాత్రలో యూనాన్ యుద్ధం తొలిఘట్టం. సన్నిహిత భవిష్యత్తులోనే, పింటంగ్ యీ అంతర్యుద్ధంలో ద్వితీయరంగం కాగలదని మేము తెలుస్తున్నాం" అని చెకాంగ్ అన్నాడు.

కమ్యూనిస్టులనుఓడించడం బ్రహ్మతరంగాదు

"పశుబలప్రయోగంతో కమ్యూనిస్టులను ఓడించడం సాధ్యంగాని విషయం. యూనాన్ పతనం కమ్యూనిస్టులకు పెద్ద దెబ్బే అయినప్పటికి, కమ్యూనిస్టులు యుద్ధాన్ని విరమిస్తారనుకోవడం అనూహ్యం" అని మాంచెస్టర్ గార్డియన్ పత్రిక సంపాదకీయంలో వ్రాశారు.

"అగ్రశ్రేణికి చెందిన సైనిక సంఖ్యాబలంతో కమ్యూనిస్టుల అణచివేయవచ్చనే చాంగ్‌కైషెక్ అభిప్రాయం తప్పు అనే విషయంతో దాదాపు రాజకీయ విషయజ్ఞులందరూ ఏకీభవించారు. రాజకీయ సంస్కరణల ప్రవేశాన్ని నిరాకరిస్తూ చైనాకు సర్వనాశనాన్ని సమకూర్చే, పురాతన రాజకీయతత్వం జీర్ణించి కరడుగట్టిన కొమింటాంగ్ పెద్దల ప్రాబల్యం, ఆధిపత్యం చైనాప్రభుత్వంపై సాగుతున్నంత కాలము కృషక ప్రజానీకంలో కమ్యూనిస్టులకు మద్దతు కుబడి, వారికి కర్షకప్రజాబాహుళ్యం యొక్క అండా అపారంగానే ఉంటాయనే సంగతి సుస్పష్టం."

ఇండియా మంత్రిశాఖ ఉద్యోగులు

(1 వ పేజీ తరువాయి)

పాలనాధికారాన్ని భారతీయులకు దత్తం చేస్తామని బ్రిటిష్‌ప్రభుత్వం మాట ఇచ్చివున్నది కాబట్టి, ఇండియామంత్రి శాఖోద్యోగుల పదవీకాల సమాప్తానికి తేదీ ఈ గడువులోపలేవుంటుందని పరిశీలకులన్నీ సాకల్యంగా తెలిసినవారంటున్నారు.

దీన్ని బట్టి 1948 జూన్ నెలలోపుగానే ఇండియామంత్రిపదవీ, ఇండియా కార్యాలయమూకూడా వాటంతటవే రద్దయిపోతవన్నమాట.

అధికారాన్ని భారతీయులకు దత్తత చేసేవరకూ ఇండియామంత్రీ, ఇండియా కార్యాలయమూ ఈ మహత్తర కార్య నిర్వహణంలో నిమగ్నమై వుండవలం జరుగుతుంది.

బ్రిటిష్‌ప్రభుత్వం చేయబోతున్న ప్రకటన ఈవిధంగా వుంటుందని స్పష్టంగా ఇప్పుడప్పుడే చెప్పడం అసంభవం. ఉభయ శాసనసభలలోనూ దీన్ని ప్రభుత్వం ప్రతిపాదిస్తుందని మాత్రం రాజకీయవర్గాల అభిప్రాయం. ఇది పార్లమెంటులో వేసే ప్రశ్నకే సంబంధించివుంటుందో, లేదా ఏదైనాచర్చే జరుగుతుందో కూడా చెప్పలేము. ఇదంతా సభ్యుల ధోరణిబట్టి, ప్రకటన ప్రాధాన్యాన్ని బట్టే ఉంటుందని ఊహించవచ్చు.

ఇట్టి ప్రకటన నొకదాన్ని చేయడం అవసరమని ఇటు లండన్‌లోనూ, అటు ఢిల్లీలోనూకూడా చాలా ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ పరిపాలకశాఖల సమస్య సునిశితమైనది కాబట్టే ఈఒత్తిడి జరుగుతున్నది. సివిల్ సర్వీస్ ఉద్యోగులకు పరిహారం ఇచ్చేవే విషయంలో ఏవిధమైన ఏర్పాట్లు జరగబోతున్నవని ప్రతికూలపక్షానికి చెందిన రాజకీయవేత్తలు కొంత ఆతృతతో ప్రశ్నిస్తున్నారు.

కేంద్రప్రభుత్వానికి అదనపు అధికారాలను సమకూర్చడానికి కనీసం ఆచరణరీత్యా అయినా దాదాపు అధినివేశ ప్రభుత్వపు హోదా లభ్యమయేటట్లు చేయడానికీ, భారతీయ నాయకులను ఈ బాధ్యతకు సంసిద్ధపరచడానికీ కొత్తవైస్రాయి పూనుకుంటానని ఇక్కడ చాలామంది అభిప్రాయం.

అధికారదత్తతకు సంబంధించిన ఈ చరిత్రాత్మకమైన పరివర్తన సమయంలో ప్రభుత్వం సాఫీగా, సవ్యంగా తన వ్యవహారాలను తాను నిర్వహించడం స్థిరమైనపరిపాలక శాఖలు సామర్థ్యంతో పనిచేయడంపై ఆధారపడివుంటుంది.

అందువల్ల భారతదేశంలో పనిచేసే ఉన్నత శాఖలభవిష్యత్ ప్రతిపత్తిని వాటి ఉద్యోగపు మరతులను స్పష్టపరచడం అవసరం. శాఖలలో పనిచేస్తున్నవారికి ఎట్టి అపోహలు, అనుమానాలులేకుండా ఒక ప్రకటన చేయడం వాంఛనీయమైన విషయమే. అధికారదత్తతతో వారి భవిష్యత్తు ఏమిటో వారికి స్పష్టం చేయాలి.

బిల్లు ప్రతిపాదన

అధికారదత్త తరువాత రాజ్యాంగామోదం చేకూరేటట్లు బ్రిటిష్ ప్రభుత్వం లాంఛనంగా ఒకబిల్లును ప్రతిపాదిస్తుందని తెలుస్తున్నది. ఈ బిల్లు ప్రతిపాదన కామన్సు సభలో ఈ సంవత్సరం సెప్టెంబరు నెల మొదలు 1948 మార్చి నెలలోపుగా ఎప్పుడో ఒకప్పుడు జరగవచ్చు. ద్వితీయ పరిశీలన వచ్చేసరికి ఈ బిల్లుపై కామన్సులో సమగ్రమైన చర్చ జరుగుతుందన్నమాట. ఇదేసమయంలో బర్మా స్వయంనిర్ణయాధికారాన్ని ఆమోదిస్తూ ఇదేవిధంగా మరొక బిల్లుకూడా ప్రతిపాదితం కావచ్చునని రాజకీయవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. ఏది ఎలాగైనప్పటికీ ఇది వచ్చేమాసంలో ఎన్నికలఫలితంగా చేకూరే బర్మారాజ్యాంగ వ్యవహారాల పురోగమనంపై ఆధారపడి వుంటుంది.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మార్చి 20:

మే	34.54/34.55
జూలై	32.62/32.63
అక్టోబరు	29.49/29.49
డిశంబరు	28.62/28.62
జనవరి	28.47/28.47
మార్చి	28.17/28.17
మే	27.69/27.69
జూలై	27.14/27.14.

మిడ్లింగ్ హోజరు 35.79

మే (గరిష్ఠధర)
(కనిష్ఠధర)

మే వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	34.51
నిన్న	34.65
ముగింపు వెల	34.54
నిన్న	34.53

అఖిల భారత ముఖ్యరాజధాని కాదగ్గ మహానగరం'

ఢిల్లీమున్సిపల్‌కమిటి వీడ్కోలు సభలో వేవెల్ ప్రసంగము

న్యూఢిల్లీ, మార్చి 20: వేవల్ దంపతులకు న్యూఢిల్లీ మునిసిపల్ సంఘం నేడు నీడ్కోలు పత్రాన్ని సమర్పించి గౌరవించింది. లార్డు వేవల్ ఈసభలో ఇంగ్లీషులో ఉపన్యసించాడు. "ఈమహానగర క్షేమంకోసం పనిచేయవలసిన బాధ్యత ఈ సంఘంమీదవున్నది. కార్యక్రమం మంతా సవ్యంగా జరగిపోతే ఇది అఖిల ఆసియాకూ రాజధానికాదగిన మహానగరం. ఇంధ్రప్రస్థ నగరవ్యవస్థ చేకూరుగాక అని ఆశిస్తున్నాను. మీసంఘం ఎన్ని ఇబ్బందులు ఏర్పడినా సర్వదా పాటిస్తూవచ్చిన ఉన్నతాశయాలను అభినందిస్తున్నాను. మలేరియా నిర్మూలంలో మీరు సాధించిన విజయాన్ని శ్లాఘిస్తున్నాను. యుద్ధసమయంలో అనేక కష్టనష్టాలు తెలిసినవి; ఢిల్లీ నగరనిర్మాణానికిఆదిలో వేసినస్థానుపఅనుగుణంగా వీటిస్థానే నూత్న భవనాలను నిర్మిస్తారని ఆశిస్తున్నాను."

కమిటీ అధ్యక్షుడు సర్ ఆర్థర్ డీన్, వీడ్కోలు పత్రాన్ని చదివాడు. అధికారస్వీకారానంతరం, లార్డువేవల్ నిర్వహించిన బాధ్యతలను, ప్

DJK 5664TB

మైనయిలమంతా అల్లా తోడుకుంటే
తోడే పనిచేస్తుంది!

ఆమె, అతిమృదువైన పెర్ల్ డస్ట్ పౌడరుతో మాలిన్యాన్ని పోగొట్టుకొని, మల్లిని నవనవత్వాన్ని అనుభవిస్తూ ఉండవచ్చు. పెర్ల్ డస్ట్ టాల్కం పౌడరు చిరకాలం నిలిచిఉండే మృదు కోమలత్వపు ఆనందానుభవాన్ని కలిగిస్తుంది. అందువల్లనే తెలివైన సొగసుగత్తెలు అనేకమంది స్నానమో, జల్లోరాగానే ఎప్పుడూ పెర్ల్ డస్ట్ వాడుతారు.

Pearl Dust
TALCUM POWDER

నవ్వని దన్నీలోని అతిమెత్తని అందాల బాయిరెట్ పౌడర్ పేరుబొందిన కెమిస్టు అందరివద్దను, స్టోర్లలోను దొరుకుతుంది.
కెరోలిన్-ఘమండ్‌రాజ్ మహల్-ఆనోలో బందర్-బాంబే.

బ్రిటిష్ ఇండియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్

ఎస్. ఎస్. "బాంద్రా" నుమూరు, ది 29-వ మార్చి తేదీలో విశాఖపట్టణమునుండి రంగూనుకు బయలుదేరును. మొదటి రెండు తరగతులకు సీట్లుగలవు. డెక్కు ప్యాసింజర్ల సీట్లు పూర్తిగా బుక్కు చేయబడినవి. బయలు దేరు ప్రయాణీకులు పాస్పోర్టు సర్టిఫికెట్లు, యిమ్యూనైజేషన్ సర్టిఫికెట్టులు పొందియుండవలయును. అట్టివారు సీట్లు ముందుగా రిజర్వుచేయించుటకు దరఖాస్తు పెట్టవలెను. బర్మా యిమ్యూనైజేషన్ క్యాంపు, మల్కాపురం వద్దనున్న, విశాఖపట్టణపు ప్రొహిబిటరు ఆఫ్ ఎమిగ్రెంట్సువారి అనుమతి పొందు నిమిత్తం సదరు కాగితములతో వారి ఎదుట హాజరగుటకు, ముందుగా మూడు రోజులు విశాఖపట్టణము రావలెను. సదరు ఆఫీసరుగారి అనుమతి పొందుట ఆవశ్యకము.

ది కోరమాండల్ కంపెనీ లిమిటెడ్.,
ఏజెంట్సు, బి. ఐ. ఎస్. ఎస్. కంపెనీ లిమిటెడ్, విశాఖపట్టణం.

కొద్ది మొత్తములు కూడబెట్టు విధానముగురించి ఇండియా వైస్ ప్రెసిడెంటు

"నేడు మనం యెదుర్కొనవలసిన ప్రమాదాలలో ఒకటి ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల..... కొద్ది మొత్తములు కూడబెట్టు విధానమును మనము అత్యావశ్యకముగ ప్రోత్సహింపవలసియున్నది. మనకు శక్తిఉన్నంత కూడబెట్టడం, మనము మనకు సహాయం చేసుకోవడమే కాకుండ, దేశానికిగూడ తోడ్పడిన వారమవుతాము."

సి. పి. గవర్నమెంటుకు జవహరిలాల్ నెహ్రూయిచ్చిన సందేశం.

అన్ని తరగతులవారికి అందుబాటులోవుండేటట్లు, కొద్ది మొత్తములు, పెద్ద మొత్తములు కూడబెట్టుటకు మాకద్ద ఆకర్షణీయమైన స్కీములు కలవు.

THE CANARA INDUSTRIAL & BANKING SYNDICATE, LTD.
కెనరా యిండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్, లిమిటెడ్.
స్థాపితము : 1925
హెడ్ఆఫీసు : ఉడిపి, దక్షిణయిండియా.

22-3-47 శనివారమునుండి 4-వ వారము
మద్రాసు ప్రభాత్‌లో
ఫేమస్ పిక్చర్సువారి - ప్రథమ చిత్రము.

నర్గిస్

యథార్థ ప్రేమగాథ
నటీనటులు : నర్గిస్, రహ్మాన్, బేబీ తబాసం, మున్నగువారు
రాబోవు మా సాంఘిక చిత్రము
మేరా - సోహాగ్
విడుదలకై సిద్ధముగా వున్నది.
తారాగణం : కమలా కోట్నిస్, అరుణ, సులోచన, చటర్జీ.
వివరములకు :
ఫేమస్ పిక్చర్సు, బెంగుళూరు సిటీ.

మదరాసు అసెంబ్లీ

సివిల్ సప్లయిల శాఖలో ముస్లిములకు ప్రాతినిధ్యంగూర్చి ప్రశ్నలు

మదరాసు, మార్చి 20 : మదరాసు అసెంబ్లీ యీవారం ఉదయం 11 గంటలకు స్పీకరు శ్రీ జి. శివషణ్ముగంగారి అధ్యక్షతను సమావేశమై ప్రారంభంలో ప్రశ్నోత్తరాలు సాగింపబడినవి.

సివిల్ సప్లయిల శాఖలో ముస్లిములకు ప్రాతినిధ్యం చాలా తక్కువగానున్న విషయమై వేయబడిన ప్రశ్నలకు ఆహారశాఖా మంత్రి సమాధానం చెబుతూ, వేరేశాఖల ఉద్యోగులను సమాస్తాలను యీ శాఖకు తీసుకోవడమైనదని, కొత్తగా నియామకం జరిగే తాత్కాలిక ఉద్యోగాలలో ముస్లిముల ప్రాతినిధ్యం ఎక్కువ చేయుటకు ప్రయత్నింపబడుతుందనీ తెలిపిరి.

ఈ శాఖలో రిటైరు అయిన వారు కొందరు ఉండడం వాస్తవమే యనియు, రిటైరు అయిన ఉద్యోగులను సామాన్యంగా ఉంచుకోడం ప్రభుత్వపద్ధతి యిప్పుడు కొనసాగుటకే అట్టివారిలో ఎవరైనా అవసరమని తోచితే వారిని ఉంచడమగునని కూడా ఆయన చెప్పెను. మలబారులో యీ శాఖలో నియమింపబడుటకు తగినంత మంది ముస్లిములు లేకపోతే యితరచోట్ల నుండి వారిని తెప్పించి నియమించరాదా యని మొహిదీన్ కుట్టిగారు అడిగినారు. ముస్లిముల ప్రాతినిధ్యం ఎక్కువచేసే విషయం ఆలోచన జరిగేటప్పుడు ఆ సంగతి జ్ఞప్తిలో నుంచుకోబడునని శ్రీ రాఘవ మీనన్ గారు సూచించిరి.

ప్రభుత్వసిబ్బందికి కావలసిన వస్త్రము

ప్రభుత్వ సిబ్బందికి సాలుకు 808000 రూపాయలసుడ్డ కావలసి యున్నదని, యీ శాఖలకు 2636-2-4 రూపాయల ఖాదీ కొనడమైనదనియు, సాధ్యమైనపుడల్లా కద్దరుగానే కొనమని ప్రభుత్వంవారెట్టి ఉత్తరవు చేయలేదనియు ప్రధానమంత్రి శ్రీ ప్రకాశంగారు శ్రీ నాగప్ప ప్రశ్నకు బదులు చెప్పిరి.

తంజావూరు జిల్లామేజిస్ట్రేటు మహ్మద్ ఇస్మేల్, జిల్లాపోలీసు సూపర్నింటు పాత్రోగార్లను ఆజిల్లానుండి మార్చివేయడంగూర్చి ముస్లిం సభ్యులు ప్రశ్న పరంపరలు కురిపించిరి. ముస్లిం జిల్లామేజిస్ట్రేటును ఆజిల్లానుండి మార్చివేయుటకు రెవిన్యూమంత్రి పన్నాగము పన్నినట్లు సభ్యుడు ఆరోపించడం సబబుకాదనియు, ఆపదమును ఆయన ఉపసంహరించుకోవాలనియు ప్రధాని కోరెను.

తాను జరిగిన విషయం మాత్రమే వివరించితిననియు, అందులో ఎట్టి ఆరోపణగాని ఉన్నదని భావించరాదనియు సలాంగారు చెప్పిరి.

ఒక మంత్రి పన్నాగం పన్నినట్లు ఆరోపణచేయడమే సరికాదని స్పీకరు తలచి ఆపదమును ఉపసంహరించుమని సలాంగారినికోరగా ఆయన తుదకు దానిని ఉపసంహరించుకున్నాడు.

డా॥ సుబ్రహ్మణ్యం:-పై అధికారులు ఆ జిల్లానుండి మార్చబడిన తరువాత అక్కడిపుడు శాంతి ఉన్నదికదా?

ప్రధాని : ఆ ప్రశ్నకు సమాధానం యివ్వడానికి సాధ్యంకాదు.

రెవిన్యూమంత్రి శోక్యం కలుగజేసుకోవడంవల్లనే యీ ఉద్యోగులను మార్చడం జరిగినదికదాయని అబ్దుల్ హమీద్ ఖాన్ గారు అడిగిరి. మంత్రులయెడలను ప్రభుత్వంయెడలను ఇట్టి ఆరోపణలు సభ్యులు చేయకుండా కట్టుపాటు చేయవలెనని ప్రధాని స్పీకరును కోరెను.

ఈ ఆరోపణకు ఆధారంలేకుండా తాసీమా చెప్పలేదనియు, దానిని బుజువు చేయగలననియు అబ్దుల్ హమీద్ ఖాన్ గారు పలుకగా ఆ అంశమును బుజువు చేయవలసినదని ప్రధాని ప్రకాశంగారు సవాలుచేసిరి.

చేమర్గుల సేతగాండ్ర వేతనములను ఏరిధంగా కంట్రోలు చేయవచ్చుననే విషయము ప్రభుత్వం ఆలోచిస్తున్నదనియు, చేనేత వస్త్రాల ధరలను కంట్రోలుచేసే విషయమైకూడా ప్రభుత్వం నిర్ణయానికి వచ్చియున్నదనియు వి. వి. గిరిగారు పై విషయమై ప్రశ్నలకు సమాధానంగా చెప్పిరి.

గుంటూరు కృష్ణాశ్రమం, కార్యదర్శి శ్రీ మద్దె వెంకటరంగయ్యగారు బండి చక్రాలకమ్మిని, యిరుసును 8-8-46 తేదీని నిర్ణీతధరకంటె ఎక్కువధరకు అమ్మినారనే నేరమునకు కేసుతేబడినది. ఆ సామానులుపై ఆశ్రమంలోనే ప్రయోజనపడని ఊక్కుసామానులు కలిగించి రయారుచేయబట్టి దీనిని గొప్పనేరముగా పెంచడం భావ్యంకాదనే తలంపులో కేసు ఉపసంహరించుకోబడినదని పరిశ్రమల మంత్రి శ్రీ వి. వి. గిరిగారు సలాంగారి ప్రశ్నకు నేడుఅసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయమున బదులు చెప్పిరి.

ప్రైవేటు పాఠశాలలలో యల్. టి. ప్యాసైన ఉపాధ్యాయుల జీతాలు తక్కువగానున్నవి గనుక ఆ స్థానాలకు తగినంత మంది అర్హులైన ఉపాధ్యాయులు దొరకకపోవడం జరుగుచున్నదనియు ఆ ఉపాధ్యాయులకు ఆకర్షణీయమైన జీతాలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం పూనుకొనునాయని వేయబడిన ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వ పాఠశాలలలో యిచ్చే స్కేళ్ళకు సరిసమానంగా ప్రైవేటు పాఠశాలల ఉద్యోగులకు కూడా యివ్వటానికి తగునైన గ్రాంటులకు కావలసిన డబ్బు లేదనియు, మునిసిపాలిటీలు స్థానిక సంస్థలకు ప్రైవేటు సంస్థలకు చేరిన పాఠశాలల ఉపాధ్యాయులకు, సంతృప్తికరమైన పారితోషికమును ఏర్పాటు చేయుటకు సాధ్యమైనంతవరకు ప్రయత్నం జరిగినదనియు విద్యామంత్రి శ్రీ కే. భాష్యంగారు చెప్పిరి.

రాష్ట్రంలో పేపరుమిల్లు

రాష్ట్రంలో పేపరు మిల్లును స్థాపించే విషయము గూర్చియు రాజమండ్రి పేపరు మిల్లును ప్రభుత్వం తీసుకొని నిర్వహించవలసిన దని అందిన విజ్ఞప్తిని గూర్చియు ఆలోచన జరుగుచున్నదని కార్మికమంత్రి శ్రీ గిరిగారు శ్రీ మల్లి కొన్నువరావు ప్రశ్నకు సమాధానంగా చెప్పిరి.

బడ్జటు చర్చ

మొయిద్దీన్ కుట్టిగారు, జిల్లా పరిపాలన డిమాండుపై ప్రసంగించినప్పిమ్మట, అన్వరుగారు, కోరెను బలపరచుచు, సభానాయకుడు, ప్రతికూలపక్ష నాయకుడు కలసిమన రాష్ట్రమునందు శాంతి కాపాడినందుకు మనమంతా అదృష్టవంతులమని. కాని శాంతిభంగానికి గల కారణాలు, గమనించి, ఉత్పన్నాలకు సరియైనమార్గాలు నిర్ణయించాలనిరి. మసీదుల ఎదుట వాయిద్యాలుండరాదని శాసనద్వారా అధిక సంఖ్యవర్గ మంత్రివర్గంవారు నిర్ణయించాలి. దేవాలయాలు హరిజనులకు తెరచినపుడు యీ మాత్రం చేయరాదా? ప్రధాని యిష్టపడితే చేయవచ్చు.

ఈ రాష్ట్రంపాలన క్రిందనున్న దీవుల పరిపాలన తాశీల్దారుకన్న దిగువతరగతి ఉద్యోగివల్ల జరుగుచున్నది. పెద్ద ఉద్యోగిని వేయాలి. జిల్లా అధికారుల సంచార కార్యక్రమాలు శాసనసభ్యులకు సకాలములో అందాలి. మంత్రులసంచారంలో ఉద్యోగులు కాంగ్రెసేతరులుకూడ చర్చించి విన్నవించుకొనుటకు అవకాశం వుండాలి. ఉద్యోగులలో చాల అవినీతి చెలరేగినవి. ముఖ్యంగా కంట్రోలువస్తువులపై పెత్తనం గలవారిలో యిది మరీ ఎక్కువ. దాన్ని బోగొట్టాలి. ముస్లిము ఉద్యోగులను తరుచు బదిలీలుచేయరాదు. ముస్లిము వర్తకులు ఎక్కువగనున్నచోట్లనైన, ఉద్యోగులందు ముస్లిము ప్రాతినిధ్యం సరిగనుండవలెను. న్యాయపరిపాలన నిర్వహణశాఖలు విభాగించినప్పిమ్మట తాశీల్దారులను తాలూకా పెద్దలుగచేసి, డిస్ట్రిక్టలక్టరు తరగతి తీసివేయాలి. గ్రామోద్యోగులకు వంశపారంపర్యం సాధ్యపడరాదు. తప్పుచేస్తే శిక్షా నర్హులుగా చేసినచో, గ్రామజీవనం బాగుపడును. అనేక ఉద్యోగాలు స్థిరంగానే తాత్కాలికమయిన పేరన నియమించుచు, సర్వీసుకు మిమను పెత్తనం తొలగిస్తున్నారు. మంత్రివర్గానికి ప్రతికూలత యీ ఉద్యోగ నియామకాలే కారణం. పైవిలాసం తెలియని ఒక హరిజనునకు ఉద్యోగంయిచ్చి, స్పీకరుకేరాపుకి ఆర్డరు పంపేరు. అలాంటి అనామధేయుల కెందుకు ఉద్యోగాలివ్వాలి. వేలూరిలో బ్రాడ్‌కాస్టింగు స్టేషను పెట్టాలని, ఆంధ్రదేశంలో 12 లక్షలు ముస్లిములున్నారు కనుక ఈ గ్రూపు రేడియో ప్రోగ్రాములు ఏర్పాటు చేయాలని సూచించిరి. విశాఖజిల్లా ఒక్కటి ఒరిస్సా అంత పెద్దది కనుక రెండుగా విభజించాలనిరి. జిల్లా ముఖ్యపట్నాలలోను, బాంక్వెటింగు హాలులోను సాంఘిక సమావేశాలందు భారతీయ స్త్రీలు బ్రిటిషు సోల్జరులతో కలసి తిరగడం వారించాలనిరి.

చెట్టినాడు కుమారరాజాగారు, శాసనసభ్యులను జిల్లా ఆహారసంఘాలు తదితర సంఘాలందు సభ్యులుగా నుండరాదనిరి. వారు జిల్లా అధికారులను మెగమాటపెట్టరాదనిరి. రెవెన్యూబోర్డు సభ్యులు మంచి పని చేయుచున్నారనియు, బోర్డు ఎత్తివేయగూడదనియు చెప్పిరి. గ్రామోద్యోగుల వంశపారంపర్య సాధ్యంకూడా లనిరి. జిల్లా ఉద్యోగుల పరిపాలనయే మంత్రివర్గం పేరు ప్రతిష్ఠలను కాపాడవలసి యున్నది. కనుక సమర్థులను నియమించాలనిరి.

సయ్యదు మహమ్మదుగారు మాట్లాడుచుండగ సభవారు ఫలహారములకు లేచిరి.

మధ్యాహ్నం అసెంబ్లీ ఫలహారాల అనంతరం తిరిగి సమావేశమైనప్పుడు మహమ్మద్ ఇబ్రహీంసాహెబ్, చిన్నఖాజీర్ మొదలైనవారు ప్రసంగించారు. అల్పసంఖ్యాకులైన మహమ్మదీయులకు జరుగుతున్న అన్యాయాలను విమర్శించారు. నైతికంగా ప్రకాశంగారికి సాటి ఎవరూ లేరనీ, స్వయంగా ప్రకాశంగారు అల్పసంఖ్యాకులకు అన్యాయం చెయ్యరనీ చినఖాజీర్ చెపుతూ ప్రభుత్వంలో మాత్రం లంచగొండితనం ప్రబలియున్నదనీ పరిపాలనలో కాంగ్రెస్‌వారి జోక్యం హానికరంగా ఉన్నదనీ అన్నారు. మహమ్మదీయులకు ప్రత్యేక నియోకవర్గాలను ఏర్పాటు చేసినప్పుడే అనేక క్లిష్టసమస్యలు పరిష్కరించబడ గలవని కూడా అన్నారు.

శ్రీ పిల్లలుమర్రి వెంకటేశ్వర్లుగారు ఐ.సి.యస్. ఆఫీసర్ల సంఖ్యను ప్రభుత్వం ఎందుకు హెచ్చించవలసి వచ్చిందో తెలియవన్నారు. ప్రతిజిల్లాలోనూ కమ్యూనిస్టులని వెంటాడవలసిందని ఉత్తరువులను చేసినదెవరో ప్రభుత్వం తెలుసుకుని అట్టిది ఇకనుంచి జరగకుండా చెయ్యాలన్నారు. రైతులను ఋణబాధనుంచి ప్రభుత్వం వెంటనే విముక్తి చెయ్యవలసి వుందన్నారు. గ్రామపునరుద్ధరణ కార్యక్రమంలో విద్యావ్యాప్తి ఆర్థికసమస్యా పరిష్కారాలు ముఖ్యమైన అంశాలుగా ఉండన్నారు. జిల్లాబలో ప్రభుత్వపాలన నిమిత్తం పెడుతున్న ఖర్చును తగ్గించేమార్గాలను అన్వేషించడానికి ఒక విచారణసంఘం నియమించబడాలని ఫెర్నాండెజ్ అన్నారు.

దక్షిణకన్నడజిల్లా రెవిన్యూ డిపార్టుమెంటులో ఒక్క మహమ్మదీయుడైనా లేడని హామ్మన్ డ్ చెప్పారు.

ప్రతికూలపక్షనాయకుడు మహమ్మద్ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ మహమ్మదీయులకు జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వం తొలగించడానికి యత్నం చెయ్యడంలేదన్నారు. పత్రికలలో మహమ్మదీయులకు విరుద్ధంగా దుష్ప్రచారం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వోద్యోగులలో మహమ్మదీయుల సంఖ్య స్వల్పంగా ఉంది. గ్రామసంఘాలు, ఆహారసంఘాలలో కూడా మహమ్మదీయులకు అన్యాయమే జరుగుతున్నది. అభిరామంలో మహమ్మదీయులు నడుపుతున్న ఒక సహకార సంఘం ఉండగా హిందువుల సంఘం ఒకదానికి ప్రభుత్వం మంజూరు చేసింది. మహమ్మదీయులకు ప్రత్యేక నియోజకవర్గాలను ఇస్తేగాని ఈ అన్యాయాలన్నీ నివారణకావన్నారు.

సమావేశం ముగిసేలోగా కంజీవరంలో హరిజనుల కల్లోలంగురించి ప్రధాని ప్రకాశంగారు ఒక ప్రకటన చేశారు. ఉత్తుకూడులోని ఒక దేవాలయానికి చెందిన చెరువులో నీటి ఉపయోగం విషయమై హరిజనులకు అగ్రవర్ణ హిందువులకు వచ్చిన వివాదం విషయమై సెంగల్పట్టు, జిల్లా మేజస్ట్రేటు ప్రభుత్వానికి వివరాలను తెలిపారు. హరిజనులు చెరువునీటిని ఉపయోగించ యత్నిస్తే అశాంతి రాగలదనే భయంతో వారు నీటిని వాడకూడదని కంజీవరం సబ్‌మేజస్ట్రేటు 144 వ సెక్షన్ కింద ఉత్తరువు చేశారు. యీ ఉత్తరువుపై హరిజనులు అప్పీలుచేశారు. కేసు ఇంకా న్యాయస్థానంలోనే ఉండగా ఉభయపక్షాలవారు ఒక సమాధానానికి వచ్చినందువల్ల జిల్లా మేజస్ట్రేటు పై ఉత్తరువును రద్దు పరిచారు. సమాధానం ప్రకారం హరిజనులు చెరువు తూర్పుభాగంలో నీటిని వాడుకోవచ్చును. శాసనసభ తిరిగి రేపు ఉదయం 11 గంటలకు సమావేశమౌతుంది.

పాము కోతి సంఘర్షణ

అహమ్మదాబాదులోని సుజరాత్ విద్యాపీఠంపద్ద వారంరోజుల క్రింద ఒక కోతికీ ఒకపాముకీ పోరాటం జరిగింది. కోతి చెట్టుమీద కూర్చొని ఉంది. కిందగా ఒకపాము పోతూఉంటుంటూచి వెంటనే దానిపైకెగిరి పడిగపట్టుకు సిలకరాచింది అలా మూడుసార్లు చేసింది. మూడోసారి పాము కోతిని చుట్టువేసి చంపింది. ఆ కోతిచేతులో పాము పడిగపట్టుకొని కూర్చుంది.

గాంధీ జోస్యులు

భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 2-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయవశీకరణి అదృష్ట యంత్రం. రు. 3. జాతకనకలు లేక తాబు వ్రాయుకాలం వృత్తి తెలుపవలెను.
హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. S. M

"వెండి ఫౌంటెన్ పెన్"
(ఒక జమిందారభిప్రాయం) చేరువపడ్డ విదేశీ కలాలకంటె చురుకుగా పనిచేయుచున్నది. వ్రాయుకొంది ఉత్సాహమే కలిగి విడువనీదు. మెత్తగా నడుచును. బ్లోకాదు. మరమ్మతురాదు సచ్చునిబో రు 10/-, బంగారుది రు 100 లు.
ఏ. వి. ఆశ్రమం, చికాకోలు.

ఇంగ్లిష్ కాకరెల్ అఫ్ కాయిల్స్ ఇంపోర్టర్సు
RADHAKANTO DOSS & SONS Ltd.
గ్లాస్, ఎనామిల్, ల్యాంపు, కన్నులు, అల్యూమినియం సామానుల డీలర్లు :
211, Old China Bazar St., Calcutta.

కుష్ఠు బొల్లి
సుఖరోగాదులకు మావద్ద గ్యారంటీ చికిత్సపొందుడు
వివరములకు: యస్. సుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via)తదుపు. M. S. M.

నరాల బలహీనతమూలంగా
మీ ఆరోగ్యానందాలకు
ప్రమాదం కలగనివ్వకూడదు

నరాల బలహీనతమూలంగా మీరు బిగుబిగుచెంది, చికాకుపడుతూ ఆనందానికి దూరులై వున్నప్పుడు. మీరు నిర్లక్ష్యం చేయక. వెంటనే నరాలకు పుష్టికలిగించే మార్గం ఆలోచించుకోవాలి. నరాలు వాటం తట అనే సడ్డుకోలేవు. వాటికి పోషణ నాపగే వస్తువు కడుపులో పడాలి.

నరాల పోషణనిమిత్తం శుద్ధమైన ఒక కప్పు "ఓవల్‌టిన్"ను నిత్యం మీరు సేవించండి. అది మీ నరాలనేకాక, మెదడును, శరీరాన్నీ ఆరోగ్యనిధిలోవుండగల పోషణ పదార్థాలను కలిగివున్నది. "ఓవల్‌టిన్" మంచి బార్లీ మాల్ట్ లోను, మీగడ తీసిన అవుపాలతోను, ప్రకృతిసిద్ధమైన విటమిన్లతోను, శరీరారోగ్యానికి, బలానికి ముఖ్యావసరమైన ఇతర వస్తువులతోను తయారైన సమగ్రమైన ఆహారం.

ప్రతిరాత్రి నిద్రపోవడానికి నరాలకు ముప్పావుగంట ముందు ఒక కప్పు "ఓవల్‌టిన్" సేవిస్తే, హాయిగా నిద్ర వస్తుంది. ఉదయం లేచినప్పుడు, మీరు ఉత్సాహంగా వెంటనే తినే తప్ప, ఇంకా పొద్దుగూకు ఉదయం గంటవద్దు.

ఓవల్‌టిన్
OVALTINE ఓవల్‌టిన్ అనేదు ఆరోగ్యకరమైనది

అందరు కెమిస్టులవద్దను, స్టోర్లలోను అమ్మబడుతున్నది.
డిస్ట్రిబ్యూటర్లు :
గ్రాహమ్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
పో. బా. నెం. 1200, మద్రాసు మరియు బొంబాయి, కరాచీ, కలకత్తాలలోను, మలబార్ కోస్టుకు ఇంగ్లీషు & స్కాటిష్ జాయింట్ కో - ఆపరేటివ్ హోల్‌సేల్ సొసైటీ లిమిటెడ్, కాలికట్.
ఓవల్‌టిన్ రాజా యిచ్చు ప్రసిద్ధగిలో వస్తూవుంటుంది. గవర్నమెంటు వారు నీలిరంగు ధరలను నిర్ణయించారు. అంతకంటె హెచ్చు చెల్లించవద్దు.

ఉచితము ఉచితము

ఆటోమటిక్
ఆరుగుళ్ళ పిస్తోలు
లైసెన్సు అవసరం లేదు.
నాటకాలు, సినిమాలకు, అపాయ సమయములలో దొంగలను భయపెట్టడానికి మంచి వుపయోగకరము. క్రేల్చినపుడు పొగ, మంటలు వచ్చును. నిజమైన రివాల్వరు వలె వుంటుంది.
సైజు 7½" × 4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు¼ (అలారం డిస్కు) ఉచితము. అదనపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ అక్సిడైజ్డు నెం 666 రు, రు 10/- అదనము రు 1/2/-లు. ప్రతి ఆర్డరుతో రివాల్వరు నూనె బుడ్డి ఉచితము. నచ్చకపోతే ఖరీదు వాపసు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 2 (2-46)
IMPERIAL CHAMBER OF SCIENCE,
(A. P. M.) P. B. 61, (LAHORE)

మా పండ్లకు
గిబ్స్ డెంటిఫ్రిస్ సేవాడుదు
మేలనగా...

సరియైన పద్ధతులు
శిధిలత రానీయక అవును
దెబ్బతిన్న పళ్లు అనేక రోగములకు మూలకారణమని మీడాక్టరు మీకు చెప్పుదురు. పళ్ల కాపుదలకు పురాతనవర్ధతులు అనగా మనిషోగ్గుగాని తదితర మోటు పదార్థములుగాని ఉపయోగించుట వలన, పళ్లపైగీతలుపడి వాటినితరచు అపాయములోనికి దెచ్చును — గీతలు పడినపన్ను త్వరలో శిధిలత నొందును. పళ్లగీతలుపడకుండ నిరపాయముగతోముటకై గిబ్స్ డెంటిఫ్రిస్ ప్రత్యేకముగ తయారు చేయబడినది. గిబ్స్ డెంటిఫ్రిస్ వారి సరియైన పద్ధతులకు మార్చుకొని మీపళ్లను శిధిలత నొందకుండ కాపాడుకొనుడు. గిబ్స్ విషక్రిమి నాశకమైనది, యింపైన రుచికలది. మరియు మీపళ్లను నిరపాయముగ తోమి తెల్లగ నుంచును.



గిబ్స్ పాలపొడి పన్నును మరియు ఇతర దంతధావన పదార్థములు లంచెను వెలతక్కువ.
గిబ్స్ పేరిలోపిసమో గించ వచ్చును

గిబ్స్ డెంటిఫ్రిస్
GD. 16-33 TL
D. & W. GIBBS LIMITED, LONDON, ENGLAND

సిజర్స్

తృప్తిగా సిగరెట్ కాల్చుటకు



సూక్ష్మమార్గము

WILLS'S

SCISSORS

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.

S. 164



విషనివారక చర్మతైలమైన జాంబక్‌ను వాడుము. జాంబక్‌లోని మూలికా తైలములు మంటలను, నొప్పులను, చిల్లబఱచి, విషక్రిములను నాశన మొనర్చును. ఆ విధంగా అవి చీమును మాన్పి శుభ్రముగా కురుపులను పోగొట్టును. త్వరలో దేహము శుభ్రపడి, బాగగును. చర్మవ్యాధులు-దెబ్బలు-మొటిమలు-మొలగజ్జి-ఎగ్జిమా కాలిపుళ్లు మున్నగువానిని పోగొట్టుటలో జాంబక్ జగద్విఖ్యాతమైనది.

Zam-Buk

జగద్విఖ్యాతమైన జాంబక్‌ను వాడుము.
జంతుతైలము కలియలేదని పూచీ యీయబడినది.

చూడండి....ఎంత అందముగా నున్నది!
వినండి....ఎంత మధురముగా నున్నది!



యుద్ధానంతరపు క్రొత్త రకము అల్ట్రా రేడియో. అన్నివిధాలా ఆధునికమైనది. మీయింట్లో నుండదగినసెట్టు.

ULTRA

అల్ట్రా రేడియో

సేవలం ఒకసెట్టుమాత్రంగాను గొప్ప సర్వీసు

హోల్ డిస్ట్రిబ్యూటర్లు:
AMA Limited ఆమా లిమిటెడ్, కెనడాబిల్డింగు, హార్నబీరోడ్డు, బొంబాయి.

NAS బ్రాంచీలు:—మదరాసు, ఢిల్లీ, కలకత్తా. 296/7

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికిని

బాట్లీవాలా ఎగ్‌మిక్శ్చర్ మరియు మాత్రలు

వాడుడు ఐ. ఎం. ఎస్. ఫార్మర్లచే తయారుచేయబడినది. కెడిపోవదు. వదులుకుండాలా మూలోను దొరకును.
హోల్ సెల్లింగ్ ఏజంట్లు:—
P. M. PATNI & Co, PRINCESS STREET, BOMBAY. 2. TEL. ADD. LIGATURE.

అమెరికాలో ప్రప్రథమ భారతరాయబారిగా నియమింపబడిన జనాబ్ అసఫాలీ, అమెరికా రాజ్యాంగశాఖ కార్యాలయానికి మొదటిసారి వెళ్లినప్పుడు ఆశాఖ కార్యదర్శి జార్జి మార్షల్ అసఫాలీ కరస్పర్శచేస్తున్న దృశ్యం. కుడివైపున వున్నవారు జనాబ్ అసఫాలీ:

ప్రకాశం మంత్రివర్గమే ఉండాలి

మదరాసు సభాతీర్మానం

కాంగ్రెసు హైకమాండు పూచీ

మదరాసు, మార్చి 20: ఆంధ్ర విజ్ఞాన సమితియందు. ప్రొ॥ మా. వెంకటరంగయ్య గారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ప్రకాశం మంత్రివర్గమే ఉండాలని కోరుచు, అది తొలగిపోయినచో కలిగే రాజకీయ చిక్కులు, క్రమ విరుద్ధచర్యల గూర్చి చర్చింప రాష్ట్రపతి కృపలానిగారి వద్దకు వెంకటరంగయ్యగారిని రాయబారం పంపుటకు తీర్మానించబడెను.

శ్రీ కె. శ్రీరామమూర్తిగారి స్వాగతోపన్యాస మయినాక అధ్యక్షుడు లుపన్యసించుచు, మంత్రివర్గం మార్పులగూర్చి అభిప్రాయం తెలుప ప్రజలకు, ఓటరులకు హక్కున్నదనియు, మంత్రివర్గం స్థిరంగా నుండకుంటే ఏ పని జరుగనేరదనియు, నీనిలు సర్వీసువారే పరిపాలన చేస్తువుంటారనియు తెలిపిరి. ఇంగ్లాండులో ఎన్నికలు జరిగినాక తిరిగి ఎన్నికలు జరిగేవరకు ప్రధాని మారడు. అమెరికాలో అధ్యక్షుడు అంతే. అందుకే ఆ రెండుదేశాలలో పరిపాలన సౌష్టవంగా నుండును. ఫ్రాంసులో పార్టీలు అనేకంవుండబట్టి 70 సంలో రిపబ్లికు పరిపాలనలో 80 మంత్రివర్గాలేర్పడబట్టి, సులభంగా యుద్ధంలో పడిపోయింది. నిజమయిన పరిపాలన సివిలుసర్వీసు వారిదే. మర్కటన్యాయం ప్రకారం, చెట్టుకి రోజూ నీళ్లుపోస్తు బ్రతికుతున్నదా లేదాయని పైకిలాగి చూసినట్లు చేయరాదు. మన రాష్ట్రంలోగూడ ఫ్రాంసు పరిస్థితు లేర్పడతాయి. కనుక మంత్రివర్గం స్థిరంగా నుండేటట్లు చూడాలి. బాంక్వెటింగు హాలులో విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదింపబడినపుడు, ఒక ఆంధ్రనాయకుడిని "ఏంజరుగుతుంది. తరువాత ఎవరి నెన్నుకుంటారు" అని అడిగేసరికి, "మీకెందుకండీ అని జబాబుచెప్పేను" అంటే ప్రజలకిదంతా ఎందుకనే భావంతో నున్నారు, యీ ప్రతికూలురు. ప్రకాశంగారు వలదనడానికి కారణం అడుగుతే ఎవరు చెప్పలేకుండావున్నారు. అందుచే అధికారవ్యామోహమే కారణమని అనుకోవాలి. డా॥ రాజనుగారు, ఫిబ్రవరి 28 మరునాడే "మూడుమంత్రిపదవులు" యివ్వనందున యిదంతా వచ్చిందని ప్రకటన చేశారు. రాజాజి డిక్టేటరులాగ పరిపాలించేడు. పార్టీ సభ్యులకు వాక్స్వాతంత్ర్యమే లేకపోయింది. ప్రకాశంగారి హయాంలో పార్టీ సభలలో యెన్నోచర్చలు జరిగి, వారు పార్టీని సంప్రదించి, ఒప్పించే అన్ని పనులు ప్రకాశంగారు చేశారు. భద్రగు విధానంగూర్చి గ్రామాభివృద్ధి విధానం గూర్చి పార్టీలో సభ్యులు ప్రతికూలంగా చెప్పనేలేదు. వ్యక్తిభేదాలవల్ల నేగాని ఇతర కారణాలు ఏమిలేవని స్పష్టమయింది. వీరు యీ రీతిగ మంత్రివర్గానికి స్థిరత్వం లేకుండా చేస్తున్నారు. ఇంకోమంత్రివర్గం వచ్చినా ఈ ఉపద్రవాలు యిట్టేచేస్తారు. శాసనసభ్యులకు తగినంత పనిలేదు. ప్రజల్లోకిపోయి నిర్మాణ కార్యక్రమం పని చేశేవారు 195 గురిలో ఏ ఐదారుగురో వుంటారు. కనుక వారిని శాసనసభకు పంపడం మనదే తప్పు. అట్టి "బ్యాకవెంచర్సు" చేతులెత్తేవారు సంతకాలు పెట్టేరు. అసెంబ్లీలో ప్రతికూలపక్షం వారికి తిరిగి అధికారం వస్తుందన్న ఆశ యెప్పుడులేదు. కనుక, కాంగ్రెసుపార్టీలోనే ప్రతికూలవర్తనులయినారు. ఈ నాటకానికి సూత్రధారులు ఢిల్లీలో కాంగ్రెసు ఉన్నతవర్గంలో నున్నారు. లోపం అక్కడుంది. రాజాజిని మదరాసు కాంగ్రెసువారు తిరస్కరించినందున అప్పటినుంచి యీ కుట్రజరుగుచున్నది. గతిసారి నాయకుని ఎన్నిక జరిగినపుడే హైకమాండువారు దౌర్బల్యంతో ప్రవర్తించేరు. ముక్కుసూటిగ ధర్మంగా ప్రవర్తించక, సంతకాలు చేయించి తెండి అని కొందరిని ప్రోత్సాహించేరు. ఇప్పుడు వర్కింగుకమిటీవారి తీర్మానం కృపాలనీద్వారా పంపిందికూడ గోడమీదపిల్లి వాటంగా నుంది. రామస్వామి రెడ్డిగారిని నాయకునిగా ఎన్నుకోడం సక్రమమా, అక్రమమా అని నిర్ణయించక, ఎక్కువమంది వద్దన్నారు కనకపొండి అని ప్రకాశం గారిని అన్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు మంచివాడే, ప్రధానియడల, సానుభూతి గలవాడే అంటారు. కాని వర్కింగు కమిటీ తీర్మానం అలావుంటే, కుట్రదారులకు ప్రోత్సాహం కలిగింది. అసమర్థులగు శాసనసభ్యులు, కుట్రదారులు కలసి, గాంధిగారి ఆమోదం పొందినాగూడ మంత్రివర్గంపై వర్కింగు కమిటీకి వైముఖ్యం ఉండబట్టి, యీమంత్రివర్గం మార్పు జరుగుచున్నది. యీ పూచీ హైకమాండువారు కూడ వహించాలి.

బ్రిటిషువారు 1948 జూలైలో అధికారం కేంద్రప్రభుత్వానికిగాని రాష్ట్రప్రభుత్వాలకుగాని యిచేస్తామని చెప్పడం చేత, తిరువాంకూరు 1795 సం॥ వలె స్వతంత్ర్యరాజ్యం అవుతుందని దివాను అన్నాడు. అట్లానే ఇండియాను, మొగలాయి చక్రవర్తుల దగ్గరనుంచి తీసుకున్న 18-వ శతాబ్దంలోని స్థితికి తెచ్చి, 50 లేక 60 రాష్ట్రాలు స్వతంత్రరాజ్యాలుగ చీల్చి, పోదామని చూస్తున్నారు. ఉత్తరాదిని నివిలువారు జరుగుచున్నది. ప్రళయంలో నున్నాము. ఇట్టి స్థితిలో దేశంలో ఐకమత్యం సామరస్యం కుదుర్చుటకు ప్రయత్నించడానికి బదులు, కాంగ్రెసు పెద్దలు వైమనస్యాలు పెంచుట శోచనీయం. కృత్రిమపరిస్థితులు కల్పించి పరిపాలక వర్గాలను మార్చుట, దేశంలో ప్రళయం యెక్కువ చేర్చుటయగును. గ్రామాలలో కాంగ్రెసు గౌరవం చెడుతుంది. కనుక మనఅభిప్రాయాలు బాహాటంగా చెప్పాలి. పత్రికలుగూడ వాటివిధి నెరవేర్చడంలేదు. ఇక్కడసభకూడ అరణ్యరోదనమే కావచ్చును. సామదానభేద దండోపాయాలన్నీ ఉపయోగించక పోవడమే ప్రకాశంగారి లోపం. అయినా ఈ మంత్రివర్గంపోవడం వల్ల రాష్ట్రానికి ప్రమాదమేయగును. ఇక ముందు ఆంధ్రుడు ప్రధానికాలేడు. ఆంధ్రదేశం బాగుపడే సూచనలన్నీ పోయి, కక్షు పెరిగినందున, యింకా హీనస్థితికి ఆంధ్రదేశం రాగలదు. కనుక యావద్భారత దృష్ట్యా చూచినా, చెన్నరాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రం దృష్ట్యా చూసినా, యీ మంత్రివర్గం మార్పు అనర్థమే యగును. కనుక ఆంధ్ర శాసనసభ్యులేనా అందరు ఐకమత్యంగా నుండమని నునం కోరడం మన విధి. ఓటరులంతా శాసనసభ్యుల చర్యలను ఖండించుచు తీర్మానంచేయా లని అధ్యక్షులు సూచించిరి.

ఈ కపటనాటకం, కుట్రఅంతా టెక్స్టయిల్ పాలసీవల్ల నష్టపోయిన కాపిటలిస్టులు నడిపిస్తున్నారని వేమూరి విశ్వనాథశర్మగారన్నారు.

కందుకూరి సత్యనారాయణగారు, యిపుడు జరుగుచున్న రాజీ ప్రయత్నాల గూర్చి తెల్పుచు, ప్రకాశంగారు కృపాలనీగారి సూచనప్రకారం సభ్యులందరిని కలిసికొంటున్నారనియు, ప్రతికూలురు ప్రధాని ఎవరని కుదరక అవస్థపడుతున్నారనికి. రేపు 12 గంటలకు రాజీనామా కుదురుతుందని చెప్పగలననికి. కోరుకొండ సత్యనారాయణగారు, 1916 లో ఇంగ్లాండులో లిబరల్ పార్టీయందు కక్షిలో కక్షి ఏర్పడి ఆస్క్విత్ ప్రభువుని లాయడ్ జార్జి పడగొట్టినా, అందునుంకి లిబరల్ పార్టీ తదనంతరం రూపు మాసిపోయింది. ఇపుడాంధ్ర కాంగ్రెసు పార్టీ గతి అంతేఅవుతని భయపడుచున్న దనికి.

ఈ సభవారు ప్రకాశం మంత్రివర్గమందు సంపూర్ణ విశ్వాసం ప్రకటించుచు, అకారణముగా వారిని పార్టీవారు తొలగించదలచుచున్నారు కనుక, అది క్రమవిరుద్ధమను విషయం కాంగ్రెసు అధ్యక్షునితో చర్చించి, తగుచర్య గైకొనవలసిందిగా కోరుటకు శ్రీ మా. వెంకటరంగయ్యగారిని రాయబారిగా నియమించడం అయిందను తీర్మానం సభలో ఆమోదించబడెను.



కుఱ్ఱవాళ్లకు: కడుక్కుమను శబ్దము... అట ప్రారంభమైనది— దానిని పట్టుకో! లేదు తప్పిపోయింది. పర్వాలేదు. పాడుగాటి కజ్జకు గుబిచూడు— ఈసారిదానిని కొట్టేసాడు అయితే ఒక్కనిమిషము. మీచేతులను చూడండి! ఓ, అవును. మీరులైఫ్‌బాయ్ అలవాటును నేర్చుకొని యున్నారని మాకు తెలియును. అయితే మీరిప్పుడు కడుగుకొనుట అవసరమని తలచరా? మరియు భోజనముచేయుటకు ముందర దాలాముల్యమైన లైఫ్‌బాయ్‌తో కడుగుటను మఱవవలన మీరు తప్పవచ్చును— లైఫ్‌బాయ్‌తో కడుగుట క్రిములను, మలినమును పోగొట్టేటటువంటిదియు, ఆంటిసెప్టిక్ అయినటువంటియునైన నొక క్రియయని యెప్పుడు సుఖవకండి. అతలంపు మీరల్లికెంత ఓదార్పునిచ్చునో మీకుతెలియదు. కావున లైఫ్‌బాయ్ అలవాటును తప్పకుండ యుంచుకొనుట మీయోయున్నది.

తల్లితండ్రులకు: మీపిల్లలు యింట్లోనో, పాఠశాలలోనో, వీధిలోనో లేకయెక్కడ అడినను మలినము లోని హానికరమైన క్రిములనుండి ఎల్లప్పుడు అపాయములోనుందురు. సాధారణమైనదుమ్ము, మలినము 27 రు తక్కువకాని వివిధములైన రోగములకు కారణమని డాక్టర్లు మనకు చెప్పుదురు. లైఫ్‌బాయ్‌తో వరహార్దమగను, నిదుదుమము తప్పకుండగను, కడుగుటయే, మలినములోని క్రిములన్ను సంహరించుటకు మిక్కిలి త్వరితమైనటువంటియు, నిరపాయమైనట్టియునైనమార్గము.

లైఫ్‌బాయ్‌గురించి మీరేమి తలచెదరో Dept. A108 P.O. Box 758, Bombay కు వ్రాయండి. "నేనెందుకు లైఫ్‌బాయ్ నుపయోగించుచున్నాను" అనేప్రశ్నకు యుత్తమమైన ప్రత్యుత్తరమునకు ప్రతినెలనొక బహుమాన మివ్వబడును.

లైఫ్‌బాయ్ మంచిసబ్బుకంటెను యుత్తమమైనది— ఇది మంచి అలవాటు



L. 84-50-40 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

"నేను లైఫ్‌బాయ్ ఎందుకు వాడతాను" అనే ప్రశ్నకు ఉత్తమమైన జవాబు పంపినందుకు ఫిబ్రవరిలో బహుమతులు దిగువవారికి యివ్వబడినవి.

1. శ్రీ ఆర్. శివసుబ్రహ్మణ్యంగారు, ట్యూటికోరిన్. 2. శ్రీ సి. రాధాకృష్ణమూర్తిగారు, నెల్లూరు.
3. శ్రీ ఎం. ఏ. సమాద్‌గారు, ఎం.ఏ., బి.ఎల్. ముజఫర్‌పూరు. 4. మల్లికా హీరాచంద్‌గారు, క్వెట్టా.
5. శ్రీ అప్పన్న యు. కే. ఢిల్లీ కంటోన్మెంటు.

"51"... ప్రపంచమునందంతట మిక్కిలి ప్రియమైన కలము



"ప్రాయుచుండగనే సిరా ఎండి పోవును!" పార్కర్ "51"

ఇంతకు పూర్వముకన్న ఇప్పుడు పార్కర్ "51" కలములను డీలరులకు ఎక్కువగా సంపుచున్నప్పటికి, ఒక కలము తయారగునంతలో 10 కొత్త ఆర్డరులు వచ్చుచున్నవి. అయితే తొందరపడి తయారుచేయజాలము. కలములలో ఎప్పుడూలేని నిర్ణయమైన యోగ్యతకు తగినట్లు తయారుచేయవలసియున్నది.

"51" కలమును చేతితో పట్టుకొన్న, చేతికి తనమైన కలమని గ్రహించగలరు. గాలిసోకకుండ, దుమ్ముపడిపోకుండ ధృఢముగా కప్పబడిన పాళి తక్షణమే వ్రాయును. 14 క్యారెట్టుల పాళి మొనమీద అతిసూక్ష్మమైన ఆస్మిరిడియం చుక్కయున్నది. చేతితో చేయబడిన లూప్‌పై గొట్టములో పేటెంటు చేయబడిన ఫిలర్ కంటికగపడనట్లు అమర్చబడినది. ఒక గొప్పవిశేషము! పార్కర్ "51" సిరాతో తృప్తికర ఉపయోగమునకుగాను ప్రజలకు మిక్కిలి ప్రియమైన కలము తయారు చేయబడినది. వ్రాయుచుండుతోనే సిరా ఎండిపోవును. గొప్ప డీలర్లందఉన్న దొరకును.

చిల్లర ధరలు

		కలము		పెన్సిలు
పార్కర్	"51" బంగారపు మూత	రూ. 63	రూ.	31-8
పార్కర్	"51" వెండి మూత	రూ. 54	రూ.	21-0
పార్కర్	"51" లాస్టలాయ్ మూత	రూ. 53	రూ.	21-0
పార్కర్	మేజర్ వాచ్యమ్యాటిక్	రూ. 37	రూ.	16-14
పార్కర్	జూనియర్ వాచ్యమ్యాటిక్	రూ. 21	రూ.	13-8

ఫ్యాక్టరీ సేల్స్ రెప్రజెంటేటివ్స్:
చూడ్ & సేమూర్ (ఇండియా) లి॥
బొంబాయి - కలకత్తా - కరాచి
మదరాసు - లాహోరు - ఢిల్లి

6704 E1

Copyright: Parker Pen Co.

22-3-47 తేదీన

ఆంధ్ర కోస్తా జిల్లాలు నిజాములు సంస్థానాలు, దత్తమండలాలలోని ముఖ్య కేంద్ర స్థానములలో విడుదల

ఉగాదికి స్పెషల్ ప్రోగ్రాము

జ్యోతి పిక్చర్సువారి

సేతుబంధన్

(తెలుగు)

ఋష్యేంద్రమణి,

బాలామణి,

సామ్రాజ్యం,

రమణారావు,

రాజారావు.

దర్శకత్వము : మధుకర్.

సంగీతము : ఎస్. దక్షిణామూర్తి.

స్టూడియో : పాలిని సినిటోన్, కొల్హాపూర్.

: డిస్ట్రిబ్యూటర్లు :

వైజాగపటము :- మెసర్సు వంది పిక్చర్సు సర్క్యూట్, బెంగుళూరు.

దక్షిణమండలములు :- మెసర్సు గట్టు ఫిలిం సర్క్యూట్, ఆదోని.

నైజాము జోమినియన్సులు : మెసర్సు నారాయణ ఫిలింసు సర్క్యూట్, సికింద్రాబాద్ (డక్కన్)

ఉత్తర సర్క్యూటులు — మెసర్సు రేవతి పిక్చర్సు, బెజవాడ.

ఇతర వివరములకు : మెసర్సు జ్యోతి పిక్చర్సు, గాంధినగర్, బెజవాడ

5-వ వారం ప్రారంభము

ప్రజలు అసమానమైనచిత్రమని మెచ్చుకున్నారు!

శ్రీమతి కృష్ణవేణి నటించిన

శోభనాచలవారి

"గొల్లభామ"

డైరెక్టర్: సి. పుల్లయ్య.

బెజవాడ — మారుతి
గుంటూరు — రాధాకృష్ణ
కాకినాడ — మినర్వా
4-వ వారం
ఏలూరు — కేసరి
3-వ వారం
భీమవరం — మారుతి
బందరు — బృందావన్
2-వ వారం
పెద్దాపురం — సోమరాజు

(చమ్రియా రిలీస్)

'ఆస్త్రో'

ఇవ్వడమే ప్రధానం!

జ్ఞానతపంగా తయారుచేసిన ప్రోత్సాహకరము కానవచ్చు 'ఆస్త్రో' అనే పదము ప్రతి బిళ్ళ మీదా చూచి కొనవలెను

'ఆస్త్రో' నొప్పిని, జ్వరమును 10 నిమిషాలలోనిలిపి వేయును. అది హృదయము అన్నకోశములను హానినిలగించదు

'ఆస్త్రో'

కంట్రోల్ విలువ:

1 అణా 3 బిళ్ళల ఒక పాకెట్టు

10 అణాలు 30 బిళ్ళల ఒక పాకెట్టు

డిస్ట్రిబ్యూటర్సు:- టి.ఎన్. మూర్తి బ్రదర్స్ అండ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ 9/10 పెడ్డనాయకన్ పేట మదరాసు. టా. 1370 టెలి. 1460.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Pattika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras.

యావద్భారతానికి ఒకే ప్రజాస్వామ్యరాజ్యాంగం ఉండాలి

నిజాం సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానాలు

హైదరాబాద్ (డక్కన్), మార్చి 19: యావద్భారతదేశానికీ ఒకే ప్రజాస్వామ్య రాజ్యాంగం ఉండాలనీ సంస్థానాల యావద్భారతంలో ఒకభాగంగా మారి ఇమిడి ఉండాలనీ 1948 జూన్‌లోగా అధికారం భారతీయులకు అప్పగించబడకుండన్న బ్రిటిషు ప్రభుత్వ ప్రకటనను ఎనర్జిటికమైన నిజాం సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గంవారు ఒక తీర్మానంచేశారు.

భారతదేశానికి రాజ్యాంగం రచించే నిమిత్తమై ప్రజాపరిషత్తులో సంస్థానాలతరపున ప్రజల ప్రతినిధులే పాల్గొనాలనీ, నిజాంసంస్థానం భారతసమాఖ్యలో చేరి, యావద్భారతంలో ఇమిడి వుండాలనీ, ప్రజాపరిషత్తులో పాల్గొనాలనీ కూడా తీర్మానాలు చేశారు.

కాశ్మీరసంస్థాన ప్రజామండలి నాయకుడు షేఖ్ అబ్దుల్లాను విడుదలచేయాలని కోరుతూ, అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడుగా ఎన్నిక అయినందుకు ఆయనను అభినందించారు.

ప్రజాపరిషత్తులో సంస్థానాల ప్రాతినిధ్యం విషయమై సారధ్య సంఘాల వారు ఒప్పుకొన్నట్లు ప్రచురితమైన విధానం ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా లేదని వీరు అభిప్రాయపడ్డారు.

బ్రిటిషు ప్రభుత్వ ప్రకటనను ఈ విధముగా విమర్శించారు: సంస్థానాలలో అధికారాన్ని ప్రజలపరంచేసే సూచన ఈప్రకటనలో లేదు. పైగా మధ్యకాలంలో ఈ సంస్థానాలకూ బ్రిటిషు రాజ్యానికీ ఉండవలసిన సంబంధ బాంధవ్యాలు ఒడంబడికల ద్వారా పర్దుకోవచ్చునని ఏర్పాటు అర్థధ్వనిగా సూచించారు. అధికారం ప్రజలవద్దనుండి బదిలీచేయబడనందువల్ల, సంస్థానాలు ఒకటితో ఒకటి విడివిడిగా వ్యవహరించే అవకాశం ఉండడంవల్లా, సంస్థానాలు భారత సమాఖ్యలో చేరకుండా ఉండేందుకూ, నిరంకుశ పరిపాలన శాశ్వతంగా సాగించేందుకూ బ్రిటిషుప్రభుత్వ ప్రకటన దోహదమిస్తున్నది. ఇందువల్ల ప్రజల స్వేచ్ఛకూ, భారతదేశ అఖండతకూ భంగం కలగడం నిశ్చయం.

గ్రామాలలో కూలిచేసుకొనే వారి స్థితిగతులు

విచారణసంఘం నియమించాలని నిజాం ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు (డక్కన్), మార్చి 19: గ్రామాలలో కూలీనాలీ చేసుకొనే వారి స్థితిగతులు ఎట్లావున్నాయో పరిశీలించి, కూలి ప్రస్తుత ధరవరలకు అనుగుణంగావుండేట్లు సూచించేందుకు ఒకవిచారణ సంఘాన్ని నియమించవలసినదని ప్రభుత్వాన్ని కోరుతూ హైదరాబాదు సహకారసంఘాల సమావేశంలో ఒక తీర్మానం చేశారు. ఈ సమావేశం ఇటీవలనే ఇక్కడ జరిగింది.

రైతుల ఉద్ధరణకు ఉద్దేశించబడిన వివిధ శాసనాలు కచ్చితంగా అమలు అయేటట్లు చూడవలసినదనీ, అన్ని గ్రామాలలోనూ ధాన్యపు బాంకులు ఏర్పరచవలసినదనీ, నాటాధనం వసూలు రెవిన్యూ ఉద్యోగులకు అప్పగించి ఇప్పుడున్న బాంకులు బలపడేటట్లు చేయవలసినదనీ కూడా ఈ సమావేశం వారు కోరారు.

నిజాం సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షపదవి

వరంగల్లు, మార్చి 18: నిజాం సంస్థాన కాంగ్రెసు అధ్యక్షపదవికి ఈసారి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు పోటీచేస్తారని తెలియవచ్చింది. నిజాంరాష్ట్ర ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షపదవికి శ్రీ సింగరులు నరసింగరావుగారు పోటీచేస్తారని తెలుస్తున్నది.

వేమూరి నాగయ్యగారి వితరణ

శారదా నికేతనానికి భూరివిరాళ వాగ్దానం

గుంటూరు, మార్చి 18: స్థానిక శ్రీ శారదా నికేతనంవారు సంగీతకళాశాల నిమిత్తం నిర్మించ బోతున్న త్యాగరాజ భవనానికి శ్రీ వేమూరి నాగయ్యగారు రూ 7500 భూరి విరాళం వాగ్దానం చేశారు.

ఆంధ్రప్రదేశ గుమిల్సు

ఆంధ్రప్రదేశగుమిల్సు ప్రభుత్వం వారు తీసుకోవలెనని కోరుచు ఒక తీర్మానాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి యస్. ఎన్. వి. రామమూర్తిగారికి, అంధ్రమహాసభ జాయింటు కార్యదర్శి అంగిజాల వెంకటేశుగారి నాయకత్వమున ఎన్. రామభద్రరాజు, పి. ఎల్. ఎన్. శర్మ, పి. సదానందమూర్తిగార్లు, దాఖలుచేశారు.

పంజాబు సమస్య: నెహ్రూ పరిష్కార సూచన

తూర్పు పశ్చిమ మండలాలకు ప్రత్యేక మంత్రివర్గాలు

లాహోరు, మార్చి 20: రాష్ట్ర ఏకత్వానికి ఎట్టిభంగమూ లేకుండా ప్రాంతీయ స్వపరిపాలనా విధానాన్ని ఏర్పాటుచేస్తే బాగావుంటుందని కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ నెహ్రూ పంజాబు సమస్యా పరిష్కారానికి ఒక సూచన చేసినట్లు 'సివిల్ మిలిటరీ గెజెట్' న్యూఢిల్లీ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ కొత్తప్రతిపాదన చిమయమైనప్పుడు ముస్లిం లీగు నాయకులతో త్వరలోనే చర్చించబోతున్నట్లుకూడా తెలుస్తున్నది. ఇది అందరికీ అంగీకృతమయితే పంజాబు రాష్ట్రంలో గవర్నరు పరిపాలన స్థానే పర్యవసక్షప్రభుత్వ స్థాపన జరుగుతుందన్నమాట. రాష్ట్రంలోని విభిన్నమైనార్టీ వర్గాల వారు, పంజాబుగవర్నరు కూడా ఈ పథకానికి సుముఖంగా వున్నట్లు తెలియవస్తున్నది.

ఈపథకాన్ని అనుసరించి అంబాలా, జలంధర్ డివిజన్లను తూర్పు మండలంలో చేర్చివేస్తారు. ఈ తూర్పు మండలంపై ముస్లిం మంత్రులు వుంటారు. వీరిలో ఒక సిక్కు, ఒక హిందూ, ఒక ముస్లిం ప్రతినిధికి స్థానం వుంటుంది. పశ్చిమ మండలంలో ముల్టాన్, రావల్పిండి ప్రాంతాలను చేరుస్తారు. మండలానికి ఇద్దరు ముస్లిం మంత్రులు, ఒక సిక్కుమంత్రి పరిపాలనా బాధ్యత వహిస్తారు. లాహోరు డివిజన్ను జాయంటుగా ఒక ముస్లిం మంత్రి, ఒక హిందూమంత్రి పరిపాలిస్తారు. మెజారిటీ, మైనారిటీ వర్గాల ప్రతినిధులకు ఈ విధంగా మంత్రివర్గంలో సూటిలిక ప్రాతినిధ్యం సమకూరుతుంది. వివిధ పక్షాల అంగీకారంతో మంత్రిపదవుల నిష్పత్తిని అవసరమైతే మార్చుకోడానికి ఎట్టి అభ్యంతరమూ వుండదు.

ఆర్థిక, ఇర్రిగేషన్ శాఖలలో తప్ప ఏ మండల మంత్రులకు ఆ మండలం సంపూర్ణ స్వపరిపాలనాధికారం వుంటుంది. మైనారిటీవర్గాలకు సమగ్రమైన రక్షణను చేకూర్చే పథకంతో ముస్లిం ప్రధానే వుండడం మంచిదనికూడా సూచించడమైనది. పంజాబు రాష్ట్ర ఏకత్వరక్షణకు ఈ పథకం సహాయకారి కావచ్చు. ఒకే గవర్నరు, ఒకే శాసనసభ వుండవలెనని కూడా ఇందులో పొందుపరిచారు.

వ్యవసాయ కూలీల స్థితిగతుల విచారణ

న్యూఢిల్లీ, మార్చి 16: 1,130 గ్రామములలో అనగా 400 గ్రామములలో ఒక గ్రామమునందు వ్యవసాయ కూలీల పరిస్థితుల విషయమై విచారణ జరుగనున్నది. కేంద్ర ప్రభుత్వమువారి ప్రచురణచే తయారుచేయబడిన ఒకప్రశ్నాపత్రము అభిప్రాయాలకుగాను రాష్ట్రీయ ప్రభుత్వములకును, సుప్రసిద్ధ ఆర్థిక శాస్త్రజ్ఞులకును పంపబడినది. వీరి అభిప్రాయములపట్టి ఉచితముగా నిర్ణయింపబడిన ప్రశ్నాపత్రము దరిమిలాను జారీ చేయబడును. ఈ ప్రశ్నాపత్రము విచారణకు ఆధారసూత్రముగా నుండును. ఈ క్రింది విషయములు కనుగొనుట విచారణ లక్ష్యమైయున్నది. వ్యవసాయకూలీలకు యెంతజీతాలు యిచ్చుచున్నారు, ఏ పద్ధతి ననుసరించి యిచ్చుచున్నారు; వారి యితర ఆదాయము; వారికి సరిగా పని దొరుకుచున్నదా, ఏ పరిస్థితులలో వారు పనిచేయుచున్నారు. వారి జీవితపరిస్థితి ఏమి? ఈప్రశ్నాపత్రములో 30 ప్రశ్నలు కలవు. ఈ ప్రశ్నలు ఒక వ్యక్తికైగాని, ఒక కుటుంబమునకుగాని సంబంధించినవికావు. గ్రామమంతటికి సంబంధించినవి. అ. ప్రె.

సింధుకు సర్వాధికారం కావాలని లీగ్ తీర్మానం

కరాచీ, మార్చి 19: కచ్చేసంవత్సరం జూన్ మాసములో బ్రిటిషువారు అధికారాన్ని భారతీయులకు సమర్పించేయడం జరిగినే అప్పుడు సింధు సర్వాధికారంగల రాజ్యంగా ప్రకటించు కోవాలని, రాష్ట్రీయ శాసన సభ ముస్లిం మెజారిటీగల హిందూయేతరుల అభ్యర్థనను సమర్థించి తీర్మానించింది. ఇందునిమిత్తం ఒక రాజ్యాంగ నిర్ణాయక సంఘాన్ని కూడా ఏర్పాటుచేసినట్లు.

అత్తిలిలో అగ్ని ప్రమాదం

40 వేల రూపాయల నష్టం అదురుతో ఒకరి మరణం

అత్తిలి, మార్చి 18: నిన్న మధ్యాహ్నం ఇక్కడ అగ్నిప్రమాదం సంభవించి 99 ఇళ్లు పనపనామయినవి. దాదాపు 1,000 మంది నిలువ నీడలేకుండాపోయారు. సుమారు 40 వేల రూపాయల నష్టం కలిగింది. కాలిపోయిన ఇండ్లు ఎక్కువ వాకలివారివి. చన్నం వెంకటేశ్వరయ్య అనే 60 సంవ్లు ఆయన ఈ ప్రమాదంవల్ల గుండె అదిరి చనిపోయాడు. స్థానిక జయలక్ష్మి థియేటర్లు ప్రొప్రయిటరు, పుస్తకసంఘం వారు, రైతుల ఇళ్ళు పోయినవారికి రెండు రోజులు సంతర్పణ చేయడానికి ఏర్పాటు చేశారు. వీరు తిరిగి ఇళ్ళు కట్టుకొనడానికి ప్రభుత్వసహాయం అవసరం.

ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షు ఎన్నిక

రాజమండ్రి, మార్చి 17: ఏప్రిల్ నెల మొదటి వారములో సుదర్శనులో జరుగు ఆం. రా. పత్రికా సంపాదకుల సంఘం వార్షిక సభకు అధ్యక్షుని ఎన్నిక జరుగవలసి వుంది. ఆ అధ్యక్షులే సాలు ఆశుగువరకూ సంఘముకు అధ్యక్షులుగా యుండుగు గాన సంఘసభ్యులు వారి వారికి తోచినవారి పేర్లు ది 26-3-47 లోగా కార్యదర్శి చింతమర్రి సత్యన్నారాయణాచార్యకు శ్రమజీవి, రాజమండ్రి, పంపవలయును.

ఒకరికన్నా హెచ్చుమంది పేర్లు సూచింపబడితే హోట్లలుద్వారా ఎన్నిక జరిగించి 30-వ తేదీన ఫలితము ప్రకటింపబడును. ఒక్కటే వచ్చినయెడల 25-నే ప్రకటించబడును అని చి. సత్యనారాయణాచార్యగారు వ్రాస్తున్నారు.

బిగపట్టిన లివర్‌నల్ల దేహ్వదు చిరాకు దనము లివర్ జెన్‌తో కొలగిపోవును. అది పరాధీన యెర్రటి రక్తకణములపై పనిచేసి మూతన చైతన్యముతో శరీరమున కంతటికి ఆరోగ్యము కొనగూర్చును. Adt. L-1.

కావలెను

చౌకరకపు సిగరెట్టు, నిప్పుపెట్టెలు, సబ్బులు, తలనూనెలకు ఏజెంట్లు కావలెను. మచ్చులకు, మరణులకు, 1947-వ సంవత్సరపు ఉచితక్యాలెండరుకు వ్రాయుడు:

FEDERAL INDUSTRIES,
No. 330, Labore. 2 (2.38)

CATARACT

Try Degon's "EYE-CURE" (Regd.) ugaranteed, specific for CATARACT and all other eye-troubles' No risk, Thousands cured without operation. Safe sure, world-wide reputed and tested. Success guaranteed. Particulars free Price Rs. 3 Postage As. 12. KAMALA WORKS (A.P.) Panchpota, Bengal.

కాశ్మీర్ అని విధములగు పిగ్గలు, పిట్టలు, పసు, ఆయాసము, మొదలగు వానికి సంజీవి. అన్నిచోట్ల లభించును

గిరిజా అండ్ కో.

కమ్మ * పొలి

గెరా మేహపుష్పము పిగ. పసాయి వ్యాధులకు వ్యాధులకు నిశ్చిత క్యాబ్రాన్ ఉపశమం శ.మి. రెడ్డి ప్రచుర్యం. ఖ. రెడ్డి [illegible] పొందుపరం [illegible]

10 నిముషములలో పని చేస్తుంది

ఫిలిం ఆర్టిస్టులకు

ఈ పత్రికలో 29-వ తేదీనాడు మా ప్రకటనకై యెదురు చూడుడు.

సారధి ఫిలిమ్సు లిమిటెడ్,

మదరాసు. 17.

CIBOL సైబాల్

మొటిమలు, అడుసుపుండ్లు, గజ్జకురుపులు, [illegible]

కాలినపుండ్లు, తామర మొదలైనవానికి అమోఘమైన [illegible]

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

THE SOUTH INDIAN MFG CO., MADURA.

ఏజెంట్లు: రాజన్ డ్రగ్‌స్టోర్స్, సైనియప్పనాయక్ వీధి, మధురాయి 3

సీతారాము జనరల్ స్టోర్స్, బెజవాడ.

గిరిజా మెడికల్ స్టోర్స్, గుంటూరు సిటీ.

అరుణా

గర్భాశయంలోగ నివారిణి

అరుణ సేవనవలన స్త్రీలకుగలుగు ఋతుశూల అకాలబహిష్టు, బహిష్టుకాకుండుట, మైల అధికముగాను, తక్కువగాను వెడలుట, శరీరము లావుబారుట, తిమ్మిర్లు, కుసుమరోగము, సంతానహీనత, మున్నగు వ్యాధులను "అరుణ" సేవనవలన పూర్ణ ఆరోగ్యము చేకూర్చి, సంతానమును గలుగచేయును.

పండిత డి. గోపాలాచార్యులవారి

ఆయుర్వేదాశ్రమం, లిమిటెడ్ మదరాసు